ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి
పవిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం!
వారం వారం తప్పక చదవండి
★
వెల : 50 పైసలు

సంపుటి 13 : : సంచిక 245 | విజయవాడ, మార్చి 16, 1973 శుక్రవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

122927

1973-74 రాష్ట్ర బడ్జెట్టులో రు. 8 లక్షల మిగులు

తెలంగాణాలో ప్రత్యేక అభివృద్ధి పథకాలకు 5.30 కోట్లు: మొత్తం మిగుల నిధుల వ్యయం

ప్రణాళికా వ్యయం కింద 87.59 కోట్ల | రెవిన్యూ ఖాతాలో 49.36 కోట్లు లోటు | కొత్త పన్నుల విధింపుకు స్వస్తి | దుర్భిక్ష నివారణకు కేంద్రం సహాయం

1973-74 న్యూఢిల్లీ, మార్చి 15— ఆంధ్రప్రదేశ్ బడ్జెట్టును నేడు లోకసభకు సమర్పించారు. ఈ బడ్జెట్టు అంచనాలలో నామమాత్రపు మిగులు ఎనిమిది లక్షల రూపాయలు వుంది. బడ్జెట్టు ప్రతిపాదనకు కొన్ని ప్రతిపక్షాలు అభ్యంతరం తెలిపాయి.

బడ్జెట్టులో ప్రణాళిక పెట్టుబడి కింద 87.59 కోట్ల కేటాయించారు. ఈ మొత్తం 1972-73 సవరించిన అంచనాలకంటె 8.30 కోట్ల హెచ్చు.

తెలంగాణా ప్రత్యేక అభివృద్ధికి 5.30 కోట్లు

తెలంగాణాలో ప్రత్యేక అభివృద్ధి పథకాలకు బడ్జెట్టులో 5.30 కోట్లు కేటాయించారు.

తెలంగాణా మిగులు నిధులు

దీనితో మొత్తం తెలంగాణా మిగులు నిధులైన 28 కోట్లు, కేంద్రం సమకూర్చిన 17 కోట్లు పూర్తిగా వినియోగించినట్టు కాగలదు.

నాల్గవ ప్రణాళిక

నాల్గవ ప్రణాళికలో కీలకమైన ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి పథకాలకు 1973-74 బడ్జెట్టులో సముచిత రీతిలో నిధుల కేటాయింపు జరిగింది.

రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతినకుండా కూడా కేటాయింపులు జరిగాయి.

ఓట్ ఆన్ అక్కౌంట్ దశలో కూడా ప్రణాళికలోని అన్ని పథకాలకు అవసరమైన నిధులను సమకూర్చడం జరిగింది. పథకాల కొనసాగింపుకు ఈ నిధులను కేటాయించారు.

రెవిన్యూ పద్దులో ఆదాయం 363 కోట్లు

ప్రస్తుత పన్నుల స్థాయిలో 1973-74 లో రెవిన్యూ ఖాతాలో ఆదాయం 363.01 కోట్లుగా అంచనా. ఈ మొత్తం ప్రస్తుత సంవత్సరంలో సవరించిన అంచనాల కంటె 5.92 కోట్లు హెచ్చు.

రెవిన్యూ ఖాతాకింద 412.37 కోట్ల వ్యయంగా అంచనా వేశారు. రెవిన్యూ ఖాతాలో 49.36 కోట్ల లోటు వుంది.

పెట్టుబడి ఖాతాకింద 49.44 కోట్ల మిగులుగా అంచనా వేశారు. అందుచేత మొత్తం మీద ఎనిమిది లక్షల రూపాయల నామమాత్రపు మిగులు వచ్చింది.

1973-74 సంవత్సరం 59 లక్షల రూపాయల నగదు బ్యాలెన్స్‌తో ముగుస్తుందని అంచనా వేశారు.

దుర్భిక్ష నివారణకోసం అత్యవసర వ్యవసాయ ఉత్పత్తి పథకాల అమలుకు, రాష్ట్ర ప్రణాళికకు కేంద్ర సహాయం క్రింద కేంద్రం అదనపు నిధులు కేటాయించడం ద్వారా ఋణం రూపంలో కేంద్రం చేసే ఆర్థిక సహాయంవల్ల పెట్టుబడి పద్దు క్రింద చెప్పుకోతగిన మొత్తం పెరిగింది.

అయినప్పటికి, తొలుత ఆశించినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు వనరులను సమకూర్చుకోలేకపోయినందున, దుర్భిక్ష, రాజకీయ కారణాలవల్ల, రాష్ట్ర ప్రణాళిక వ్యయం 78.97 కోట్ల రూపాయలు వుండవచ్చు.

అదనపు కేంద్ర సహాయం ద్వారా, రిజర్వు బ్యాంకులోని ఓవర్‌డ్రాఫ్టుక్రింద చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం 60.23 కోట్ల రూపాయలు ప్రత్యేక ఋణం మంజూరు చేయడంవల్ల రాష్ట్ర బడ్జెట్టులో 51 లక్షల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో మిగులు వుంటుంది.

కొత్త పన్నులు

ఆంధ్రప్రదేశ్ బడ్జెటులో కొత్తగా పన్నులను విధించలేదు.

రాష్ట్రంలో పరిస్థితి త్వరలో సాధారణ స్థాయికి రాగలదనే ఆశాభావాన్ని శ్రీ గణేష్ వ్యక్తపరచారు.

ఈ సంవత్సరం తొలి మాసాలకు మాత్రమే ఓట్ ఆన్ అక్కౌంట్ ప్రతిపాదించ సంకల్పించామని ఆయన అన్నారు.

తరువాత ఆ రాష్ట్రం శాసనసభ మొత్తం బడ్జెట్‌ను ఆమోదించే అవకాశం రాగలదని ఆయన అన్నారు.

కేంద్రం సహాయంతో నిర్వహించే పథకాలకు కేంద్ర ప్రణాళిక పథకాలకు బడ్జెట్టు అంచనాలలో 17.46 కోట్ల రూపాయలు కేటాయించారు.

పన్నుకాదు. చిన్నకారు రైతులలోను, వ్యవసాయ కార్మికులలోను, విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ప్రత్యేక ఉపాధి కల్పన కార్యక్రమాలు ఈ మొత్తంక్రింద అమలుజరిపే వివిధ కార్యక్రమాలలో వున్నాయి.

మణిపూర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం వాయిదా

ఇంఫాల్, మార్చి 15— అసెంబ్లీ భవనాలవద్ద శాంతిభద్రతల పరిస్థితిదృష్ట్యా, మణిపూర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాన్ని నేటి ఉదయంనుంచి వాయిదా వేసినట్టు స్పీకర్ డాక్టర్ తంగ్రమణి నేడు తెలిపారు.

పాలకపక్షమైన యునైటెడ్ లెజిస్లేటర్ పార్టీకి చెందిన తొమ్మిదిమంది సభ్యులు రాజీనామా చేయడంతో అసెంబ్లీ వాయిదా వేయ

(మిగతా 8 వ కాలంలో)

లోకసభనుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్: ఆంధ్ర బడ్జెట్ ప్రతిపాదనకు నిరసనగా

న్యూఢిల్లీ, మార్చి 15— ఆంధ్రప్రదేశ్ బడ్జెట్టును కేంద్ర రెవిన్యూ, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోకసభలో ప్రతిపాదించడానికి నిరసనగా జనసంఘం, సోషలిస్టు పార్టీ, పాత కాంగ్రెసు, తెలంగాణా ప్రజాసమితి సభ్యులు వాకౌట్ చేశారు.

ఆంధ్ర అసెంబ్లీని రద్దు చేయనందున వచ్చిందని, అందుచేత వెంటనే బడ్జెటును ప్రతిపాదించడానికి వీలు లేదని లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అధ్యక్షుడు సభ్యులుగా వున్న శ్రీ కమలాపాత్రుడూ, శ్రీ నీలపుత్రుడూలైన శ్రీ ఎస్.బి. గిరి తదితరులు ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేశారు.

రాష్ట్రపతి ఉత్తర్వు మేరకు రాష్ట్ర అసెంబ్లీని సస్పెండ్ చేయడం దృష్ట్యా ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో పరిశీలనాంశం లేదని శ్రీ తివారి అన్నారు.

అసెంబ్లీ కార్యకలాపాలను పార్లమెంట్ నిర్వహించవలసి వుంటుందని ఆయన అన్నారు.

అప్పుడు శ్రీ కె. ఆర్. గణేష్ ఆంధ్ర బడ్జెటును సభకు సమర్పించారు.

బడ్జెట్టును సభకు సమర్పించడానికి అవరోధం కల్పించడానికి శ్రీ బాడ్‌పాయ్, శ్రీ సమర్‌గుహాలుకూడా ప్రయత్నించారు.

ఆంధ్ర అసెంబ్లీ బలాబలాలలో మార్పు

బడ్జెట్టును సమర్పించడానికి ముందుగా శ్రీ ఎస్.బి. గిరి అధ్యంతరం తెలిపారు.

రాష్ట్రపతి నిరాపాలన విధించిన తరువాత అసెంబ్లీలో పార్టీల బలాబలాలలో మార్పు వచ్చిందని, రాజీనామా చేసినవారిలో ఇద్దరు మంత్రులు, డిప్యూటీ మంత్రికూడా అన్నారు.

రాజీనామా కారణాలు తెలియరాలేదు.

స్పీకర్ పదవిని వదిలి బయటకు వెళ్ళిన తర్వాత పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు ఆయన తర్కను విమర్శించారు.

ప్రతిపక్ష బెంచీలలో 17 మంది కాంగ్రెసు సభ్యులు, అయిదుగురు సి.పి.ఐ. వారు, ఎనిమిదిమంది ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ గ్రూపువారు వున్నారు.

జాతీయ వ్యవసాయ కమిషన్ చెయిర్మన్ శ్రీ ఎన్. ఆర్. మిర్దా ఆ కమిషన్‌కు చెందిన నాలుగు తాత్కాలిక నివేదికలను న్యూఢిల్లీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు సమర్పించినప్పటి ఫొటో

'ఉపఖండంలో ఏ దేశానికి మారణ ఆయుధాలు సప్లయిచేయరాదు'

తమ ప్రభుత్వం నిర్ణయంచేసినట్లు ప్రధాని శ్రీమతి గాంధికి అమెరికా రాయబారి వివరణ

ఇండియాతో ఆయుధాలపోటీకి దిగబోమని పాక్ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15— అమెరికా రాయబారి శ్రీ డేనియల్ పాట్రిక్ మొయిహన్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొన్నప్పుడు, పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయిచేయాలన్న అమెరికా నిర్ణయంవల్ల భారతదేశపు అభిప్రాయాలను, ఆందోళనను శ్రీమతి గాంధి తెలియజేసినప్పుడు శ్రీ మొయిహన్ ఈ విషయం చెప్పారు.

తమ ప్రభుత్వం ఇంతకుముందు చేసుకొన్న ఒప్పందాలను మాత్రమే ఇప్పుడు అమలుజరుపుతున్నదని శ్రీ మొయిహన్ వివరించినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

పార్లమెంటు భవనంలోని తమ కార్యాలయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో ముప్పయి నిమిషాలపాటు సంభాషణలు జరిపిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాను గురించి చెప్పడానికి శ్రీ మొయిహన్ నిరాకరించారు.

శ్రీమతి గాంధికి - నిక్సన్ లేఖ

ప్రెసిడెంట్ నిక్సన్ నుంచి ఒక లేఖను ఆయన శ్రీమతి గాంధికి అందజేశారు. అయితే, ఆ లేఖలోని వివరాలు వెల్లడించలేదు.

ప్రధానితో చర్చలు అత్యంత స్నేహపూర్వకంగా జరిగాయని ఆయన వర్ణించారు. తమ ప్రభుత్వం అభిప్రాయాలను శ్రీమతి గాంధి తెలియజేశారని చెప్పారు.

ఉపఖండంలోని కొత్త పరిస్థితిపట్ల తమ ప్రభుత్వ వైఖరిని ఆయన ప్రధానికి వివరించారు. భారతదేశంతో స్నేహ సంబంధాలను అమెరికా కోరుకున్నదని శ్రీ మొయిహన్ వివరించారు.

పాక్ ప్రతినిధి వ్యాఖ్య

ఇస్లామాబాద్, మార్చి 15— భారతదేశంలో ఆయుధాల పోటీలో పాల్గొనే ఉద్దేశం పాకిస్తాన్‌కు లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఉపఖండంలో ఆయుధాల సప్లయిపై నిర్బంధాలను అమెరికా తొలగించినదానైన, భారతదేశ భద్రతకు అందువల్ల తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని భారత విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వర్ణ్‌సింగ్ విన్న చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆ ప్రతినిధి ఈ విషయం చెప్పారు.

"ఇండియా, పాకిస్తాన్‌ల సైనిక బలా బలాల నిష్పత్తి మారబోదు"

ఇస్లామాబాద్‌కు ఆయుధాలసరఫరా నిరాకరణాన్ని సమర్థిస్తూ అమెరికా ప్రతినిధి ప్రకటన

న్యూయార్క్, మార్చి 15— పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా నిషేధాన్ని తొలగించాలన్న నిర్ణయాన్ని సమర్థించుకొంటూ ఈ నిర్ణయం వల్ల ప్రస్తుతం ఇండియా, పాకిస్తాన్ సైనిక బలాబలాల నిష్పత్తి మారబోదని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాను పునరుద్ధరించడానికి అమెరికా మరొక కారణం కూడా చెప్పింది. పాకిస్తాన్‌కు ప్రధాన ఆయుధాలమీగడ తామే సరఫరా చేశామని. వాటి విడిభాగాలను సరఫరా చేయని విషయంలో ప్రధాన ఆయుధాలు విడువయోగం కాగిలవని కూడా అమెరికా పేర్కొన్నది.

ఉపఖండంలోని దేశాలకు ఆయుధాల సరఫరాపై 1971లో విధించిన ఆంక్షలను తొలగించాలని విదేశాంగశాఖ ప్రతినిధి ఛార్లెస్ బ్రే చేసిన ప్రకటన ఇండియా, పాకిస్తాన్‌లకు రెంటికీ వర్తిస్తుంది. అయితే దీనివల్ల పాకిస్తాన్ ఎక్కువ లాభం పొందుతుంది. అంటే పాకిస్తాన్‌కు ఎక్కువ ఆయుధాలు సరఫరా అవుతాయి.

1971 లో విధించిన ఆంక్షలను తొలగించడంవల్ల పాకిస్తాన్‌కు విడిభాగాలు, బాగు చేయబడిన విమానం ఇంజన్లు, సాయుధ సిబ్బంది రవాణా వాహనాలు 300, పారాచ్యూట్సు లభిస్తాయి. వీటి విలువ 9.7 కోట్ల రూపాయల మేరకు వుంటుంది. ఇందులో 70 లక్షల రూపాయల విలువగలవి విడిభాగాలు కాగా, మిగతావి సాయుధ సిబ్బంది రవాణా వాహనాలు. ఇండియాకు ఉత్తర ప్రాంతంలో రాడార్ వ్యవస్థ నెలకొల్పడానికి అమెరికా తగు పరికరాలు సరఫరా చేస్తుంది.

ఇండియాకు కమ్యూనికేషన్ సామగ్రి సరఫరాను అమెరికా 1971 యుద్ధకాలంలో రద్దుచేసింది.

పాకిస్తాన్‌కు ఆయుధాల విడిభాగాల సరఫరాను పునరుద్ధరించే విషయం నిక్సన్ ప్రభుత్వం పరిశీలనలో కలదని అమెరికన్ కాంగ్రెసు ఉప సంఘం సమావేశంలో జోసెఫ్ సిస్కో ప్రకటించిన 24 గంటలలోనే అమెరికా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

ఈ మేరకు నిర్ణయం "ఇటీవల" జరిగిందని ఇది వెంటనే అమలులోకి రాగలదని ఛార్లెస్ బ్రే చెప్పారు.

ప్రెసిడెంట్ భుట్టో ప్రత్యేక దూత ఘులామ్ ముస్తాఫాఖార్ కొద్దిరోజులక్రితం వాషింగ్టన్ సందర్శించారు.

విదేశాంగశాఖ ప్రతినిధి విన్న చేసిన ప్రకటన ప్రకారం ఇండియా, పాకిస్తాన్‌లకు లోగడ సరఫరాచేసిన విడిభాగాలు మాత్రమే సరఫరా చేయగలమని పేర్కొన్నారు.

ఛార్లెస్ బ్రే ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 1967 అక్టోబర్‌లో అంక్షలను పొడిగించినప్పుడు సైనిక విమానాల కొనుగోలుకు పాకిస్తాన్ కొన్ని ఆర్డర్లు చేసిందని తెలియజేశారు. అయితే అప్పటికే వెన్నుల గడువు ముగిసిందనిచెబుతూ ఆ వెన్నుల పునరుద్ధరణకు అవకాశం వున్నదీలేనిదీ స్పష్టంగా చెప్పలేదు.

సాయుధ సిబ్బంది రవాణా వాహనాలకు పాకిస్తాన్ ఈవరకే డబ్బు చెల్లించిందని విన్న అమెరికా చేసిన నిర్ణయం "తన సొంత ఆస్తిని" కాస్త తీసుకొనిపోవడానికి అనుమతించడం మాత్రమేనని ఛార్లెస్ బ్రే వివరించారు.

మారణాయుధాలు కాని ఆయుధాలు ఈవరకే సరఫరా చేసిన సామగ్రి విడిభాగాలు కొనుగోలుకు అమెరికన్ సంస్థలలో ఒప్పందం చేసుకొనడానికి ఇప్పుడు ఇండియా, పాకిస్తాన్‌లకు స్వేచ్ఛ వుంటుంది.

ఛార్లెస్ బ్రే ప్రకటన ప్రకారం పాకిస్తాన్‌కు అమెరికా విడిభాగాలు, పారాచ్యూట్లు, బాగుచేసిన విమానాల ఇంజన్లు సరఫరా చేస్తుంది.

తమ నిర్ణయాన్ని గురించి న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లకు ఈవరకే తెలియజేసినట్టు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పాడు

ఇండియాకు కొంతకాలం క్రితం హామీ విచ్చిన రాడార్ వ్యవస్థకు అవసరమైన సామగ్రిని పంపమన్నట్టు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

"మా అంచనా ప్రకారం ఈ నిర్ణయాల వల్ల ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సైనిక బలాబలాల నిష్పత్తిలో ఎట్టి మార్పు వుండదు. ఉపఖండంలో ఆయుధాల పోటీకి దారి తీసే విధానాన్ని బలపరచరాదన్నదే 1965 నుంచి మా విధానం" అని విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పాడు.

మూడవ దేశం ద్వారా పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాచేసే ప్రతిపాదన ఏదైనా కలదా? అని ప్రశ్నించగా అట్టి బదిలీలు అమెరికా ప్రభుత్వం అనుమతి లేకుండా జరగరాదన్న విబంధనకలదని ఆయన బదులుచెప్పారు.

చెస్టర్ బౌల్జ్ విమర్శ

ధాకా, మార్చి 15— పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాను పునరుద్ధరించాలన్న అమెరికా ప్రతిపాదనవల్ల ఉపఖండంలో శాంతి భద్రతలు బాగా దెబ్బతినగలవని ఇండియాలో అమెరికా మాజీ రాయబారి చెస్టర్ బౌల్జ్ విన్న ఇక్కడ చెప్పారు.

నిక్సన్ ప్రభుత్వం అట్టి ప్రతిపాదన చేస్తే దాన్ని అమెరికా ప్రజలు, అమెరికన్ కాంగ్రెసు ప్రతిఘటించగలవని బౌల్జ్ పేర్కొన్నారు.

విమాన ప్రమాదంలో ముగ్గురి మృతి

హైదరాబాద్‌వద్ద దుర్ఘటన

హైదరాబాద్, మార్చి 15— ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన అవ్రో (ఆయింగ్ విమానం ఒకటి నేటి పాయంత్రం దక్షిణ మధ్య రైల్వే హెడ్ క్వార్టర్స్ భవనం వద్ద కూలిపోయింది.

ఈ విమానంలో ముగ్గురు పైలట్లు వున్నట్టు పౌర విమానయాన శాఖ వర్గాలు తెలిపాయి.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు నివాసభవనం వద్దగల ఒక భవనం నుంచి ఈ విమానం దూసుకుపోయింది.

సహాయ కార్యక్రమాలు ప్రారంభించి దాదాపు సేపయినప్పటికి ముగ్గురు వైమానికుల జాడ తెలియలేదు.

ఆ విమానంలో శిక్షణ పొందుతున్న ట్రయినర్, నావిగేటర్, ట్రెయినీ వున్నారు. విమానం కూలిపోయేముందు క్రిందగా ఎగురుతూ చివరకు ఒక భవనాన్ని గుద్దుకుంది. ఆ భవనంలో నాలుగు పార్టీ కుటుంబాలు వుంటున్నాయి. ఇంటిలోని వారు బయటకు పరుగెత్తారు.

ఇంటిలో పనిచేస్తున్న ఒక వృద్ధలంబాడీ స్త్రీకి గాయాలు తగిలాయి. ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. ప్రమాదం జరగడానికి ముందు ఆమె ఇద్దరు పిల్లలు భవనం బయటకు పరుగెత్తడంతో వారు ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు.

శిథిలమయిన విమానాన్ని చూసేందుకు వేలాదిమంది ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లారు.

ప్రజలను అదుపుచేయడానికి సి.ఆర్.పి. ఐదారుగురిని ఏర్పాటు చేశారు.

ప్రమాదంవల్ల భవనంలో కొంతభాగం దెబ్బతిన్నది. విమానం ఒక రెక్క పూర్తిగా దెబ్బతినిపోయింది.

కమాండర్, మరి ఇద్దరు శిక్షణలోవున్న పైలట్లు చనిపోయినట్టు రాత్రి ఎనిమిది గంటలకు తెలిసింది.

శ్రీ పంత్‌తో ఐ.బి., శ్రీ రాములు చర్చలు

ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం సాగుతున్న ఎన్.జి.ఓ.ల ఉద్యమం గురించి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15— ఆంధ్ర ఉద్యోగుల కార్యాచరణసంఘం కన్వీనర్ శ్రీ ఐ. బి. రామకృష్ణారావు నేటి ఉదయం కేంద్రహోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజనకోరుతూ మూడు మాసాలుగా ఎన్. జి. ఓ. లు సాగిస్తున్న సమ్మె గురించి శ్రీ రామకృష్ణారావు, శ్రీ పంత్ చర్చించారు.

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగం నుంచి సస్పెండు చేసిన శ్రీ రావువెంట శ్రీ ఎ. శ్రీరాములు, ఇతర కార్యాచరణ సంఘం సభ్యులు వున్నారు.

వారు శ్రీ పంత్‌ను తిరిగి ఈ సాయంత్రం కలుసుకొనవున్నారు.

శ్రీ ఐ. బి. ప్రభృతుల ఢిల్లీ పయనం

హైదరాబాద్, మార్చి 15— ఉద్యోగులు, ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సంఘపు కన్వీనర్ శ్రీ ఐ.బి. రామకృష్ణారావు కూడా కేంద్ర నాయకుల నుంచి వచ్చిన సందేశం అనుసరించి ఈ రోజున ఢిల్లీ వెళ్ళారు.

కేంద్ర నాయకుల నుంచి వచ్చిన సందేశం ప్రకారం సెక్రటేరియట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు, గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం తరపున శ్రీ కె.జి.జి. ప్రసాద్, విద్యుత్ ఉద్యోగుల సంఘం తరపున శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ తరపున శ్రీ సుబ్బారెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల తరపున శ్రీ భద్రయ్యకూడా ఈరోజున ఢిల్లీకి వెడుతున్నారు.

(3 వ కాలం తరువాయి)

వలసి వచ్చింది. రాజీనామా చేసినవారిలో ఇద్దరు మంత్రులు, డిప్యూటీ మంత్రికూడా అన్నారు.

రాజీనామా కారణాలు తెలియరాలేదు.

స్పీకర్ పదవిని వదిలి బయటకు వెళ్ళిన తర్వాత పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు ఆయన తర్కను విమర్శించారు.

ప్రతిపక్ష బెంచీలలో 17 మంది కాంగ్రెసు సభ్యులు, అయిదుగురు సి.పి.ఐ. వారు, ఎనిమిదిమంది ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ గ్రూపువారు వున్నారు.

బీహార్ అసెంబ్లీలో ప్రభుత్వం ఓటమి

అమ్మకం పన్ను బిల్లుకు ప్రతిపక్షం సవరణకు శాసన సభ ఆమోదం

పాట్నా, మార్చి 15— అమ్మకం పన్ను సవరణ బిల్లుకు ప్రతిపక్షం తెచ్చిన సవరణపై జరిగిన అకస్మిక ఓటింగులో బీహార్ ప్రభుత్వం పరాజయం పొందింది. నేటి మధ్యాహ్నం రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షం సవరణకు 42 ఓట్లు, వ్యతిరేకంగా 28 ఓట్లు వచ్చాయి.

లోకం తీరు

"సమ్మర్ క్రాప్ అని, అంత కత్తెర వేయించుకోకుండా, మీ సుపుత్రుడిలాగా జుట్టు పెంచండి. ఎండ దెబ్బ తగలకుండా వుంటుంది!"

1973 మార్చి 16 శుక్రవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ ద్వాదశి
ద్వాదశి: ఉ॥ 7–24 ఆశ్లేష: మ॥ 3–18
వర్జ్యం: రా॥ 2–31 నుంచి 4–06 వరకు
త్రయోదశి: తె॥ 6–17

• • • •

1973 మార్చి 17 శనివారం
శ్రీ పరీధావి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: తె॥ 5–28 మఘ: మ॥ 2–20
వర్జ్యం: రా॥ 10–20 నుంచి 11–56 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పత్రికా స్వాతంత్ర్యం–2

నిన్నటి సంపాదకీయంలో మేము సి. పి. స్కాట్ ప్రసక్తి తెచ్చాము, లార్డ్ నార్త్‌క్లిఫ్ ప్రసక్తి తెచ్చాము, బహుళ ప్రజాభిప్రాయానికి భిన్నంగా వీరు నిలిచిన రెండు సన్నివేశాల ప్రసక్తి తెచ్చాము.

కాగా, ఈ నాటి సంపాదకీయంలో మరిద్దరు ప్రముఖుల ప్రసక్తిని మేము తీసుకురాగోరుతున్నాము. వీరు పత్రికా సంపాదకులు కాదు, మహా మేధావులు, తమ చింతనతో తమ తరాలను, దేశాలనేకాక, అన్ని తరాలను, అన్ని దేశాలను ప్రభావితం చేసినవారు.

వీరిద్దరిలో మొదటి మేధావి వోల్టేర్. ఒక సందర్భంలో ఈ యన "I detest what you say; I will defend to the death your right to say it". అని ఉద్ఘాటించాడు. ఈ పలుకుల తాత్పర్యం "నీవు చెబుతున్నదాన్ని నేను విద్వేషిస్తున్నా. దాన్ని చెప్పడానికి నీకున్న హక్కును కాపాడ్డానికై నా ప్రాణా లొడ్డుతాను"అని.

ఇదే నిజమైన స్వాతంత్ర్యప్రియుడు, నిజమైన ప్రజాస్వామ్యవాది అనుసరించదగు వైఖరి. పూనవలసిన దీక్ష, సన్నద్ధపడవలసిన త్యాగం! వాక్‌స్వాతంత్ర్యం లేనినాడు, పత్రికా స్వాతంత్ర్యంలేనినాడు రాజకీయ స్వాతంత్ర్యం లేదు. ప్రజాస్వామ్య మైనా లేదు. అందువల్ల అన్యులకు వైఖరులను, భావాలను మనం హర్షించలేనప్పుడు సయితం ఆ వైఖరులను అవలంబించడానికి, ఆ భావాలను వెల్లడించడానికి వారి కున్న హక్కును మనం గౌరవించాలి. ఇంతేకాదు. అవసరమైతే, వారి హక్కును కాపాడ్డానికై ప్రాణా లొడ్డడానికైనా ఆయత్తపడాలి.

వాక్ స్వాతంత్ర్యానికి, పత్రికా స్వాతంత్ర్యానికి ముప్పువచ్చేది ప్రభుత్వంనుంచి మాత్రమే కాదు, సంఘంనుంచి కూడా. కొన్ని కొన్ని సందర్భాలలో ప్రభుత్వం అసహనంకంటె, దాని నిరంకుశత్వం కంటె సంఘం అసహనమే, దాని నిరంకుశత్వమే మరింతగా దుస్సహం! ఈ విషయాన్ని బ్రిటిష్ మేధావి, "లిబరలిజం" వ్యాప్తికి విశేషంగా కృషిచేసిన - మహాశయుడు జాన్ స్టూవర్ట్ మిల్ ఎన్నడో స్పష్టంచేశాడు. ఆయన పలుకు లివి :

When society is itself the tyrant ··· it practises a social tyranny more formidable than many kinds of political oppression, since ··· it leaves fewer means of escape, penetrating much more deeply into the details of life, and enslaving the soul itself. Protection, therefore, against the tyranny of the magistrate is not enough; there needs protection also against the tyranny of the prevailing opinion and feeling; against the tendency of society··· to compel all characters to fashion themselves upon the model of its own.

ఈనాటి మనరాష్ట్ర పరిస్థితులకు ఈ పలుకులు పూర్తిగా వర్తిస్తున్నాయని మేము ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. "మాది బహుళ జనాభిప్రాయం కాబట్టి, దాన్ని మీరు విధిగా సమర్థించా"లని విభజనోద్యమంవారు పత్రికలను నిర్బంధించడంలేదా? "ఇందుకు భిన్నంగా వెడితే, హతమార్చగల"మని బెదిరించడం లేదా? తమ బెదిరింపులను వీలుచిక్కినమేరకు నిజం చేయడం లేదా? అప్పుడప్పుడు న్యూస్‌పేపర్ పార్సిల్సును తగలబెడుతున్నారు. న్యూస్‌పేపరు వ్యాన్సును తగలబెడుతున్నారు. న్యూస్ పేపర్ ప్రెస్సులపై దాడిచేసి, వాటిని నష్టపరుస్తున్నారు; పత్రికా విలేకరులపై, సంపాదకులపై చేయి చేసుకొంటున్నారు. నేటి వార్తలప్రకారం కడపలో ఒక పత్రికా విలేకరి ఇంటికే నిప్పుపెట్టి, దాన్ని కాల్చివేశారు !!

మిల్ పలుకులలో ఇది "ప్రభుత్వ నిరంకుశత్వంకంటె దారుణమైన సాంఘిక నిరంకుశత్వం". తిరిగి ఆ యన పలుకులలో ఇది "ఆ త్మ నే బానిసతనంలో బంధించగల నిరంకుశత్వం.

అయినా, ఈనాటి వరకు విభజనోద్యమ నాయకులలో ఒక్క ప్రముఖుడైనా ఈ నిరంకుశత్వాన్ని ఖండించలేదు. వాక్ స్వాతంత్ర్యంలో, పత్రికా స్వాతంత్ర్యంలో వీరికి నమ్మకంలేదా? ప్రజాస్వామ్యంలో నమ్మకం లేదా? "ఆత్మనే బానిసతనంలో బంధించడం" జరిగినా, వీరి దృష్టిలో అది ప్రత్యేక రాష్ట్ర సాధనకు చెల్లించదగు స్వల్ప మూల్యమా?

రాష్ట్ర విభజన జరగవచ్చు, జరగకపోవచ్చు. ఏ మైనా, ప్రజాస్వామ్య జీవితపు విలువలను— దాని పవిత్రమైన విలువలను— పూడ్చిపెట్టడం మాత్రం విజ్ఞులకు బాధ కలిగిస్తుంది, ఆవేదన కలిగిస్తుంది.

ఇప్పుడు ప్రమాదం సంఘటిల్లుతున్నది కొన్ని పత్రికలకు మాత్రమే కాదు, కొందరు పత్రికా విలేకరులకు, సంపాదకులకు మాత్రమే కాదు; మిల్టన్, వోల్టేర్, జెఫర్సన్, జాన్ స్టూవర్ట్ మిల్. సి. పి. స్కాట్, తిలక్, గాంధి, శిశిర్‌కుమార్ ఘోష్, సి. వై. చింతామణి, రామానంద ఛటర్జీ, ముట్నూరి కృష్ణారావు ప్రభృతులు మనకు సంక్రమింపజేసిన అమూల్యమైన వారసత్వానికే ఇది ఘోర ప్రమాదం !

చీరాలలో ఆంధ్రసేన కార్యవర్గ సమావేశం

విజయవాడ, మార్చి 15— ఆంధ్రసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశం చీరాలలో లోగడ ప్రకటించినట్లు మార్చి 16 వ తేదీన కాక 19, 20 తేదీలలో జరగగలదని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు తెలియజేశారు.

"ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేయండి"

కడప బహిరంగ సభలో వక్తల ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మార్చి 15— ప్రత్యేకాంధ్రోద్యమం ప్రజలకు పెక్కు ఇబ్బందులు కలిగించినప్పటికీ, ఉద్యమం అత్యున్నత స్థాయికి చేరుకున్నదని మాజీ పార్లమెంటు సభ్యుడు, ఆంధ్రోద్యమ నాయకులలో ఒకరైన శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడొక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ సభ 11 వ తేదీ రాత్రి జరిగింది. మూడున్నర కోట్ల ఆంధ్ర ప్రజల ప్రత్యేక రాష్ట్ర వాంఛ గురించి ప్రస్తావిస్తూ శ్రీ విశ్వనాథం, ఈ కోరిక న్యాయ సమ్మతమైనదని రాజ్యాంగబద్ధమైనదని, ప్రజాస్వామికమైనదని అన్నారు. అందువల్ల ఆంధ్రుల కోరిక కొనసాగితీరవలెనని తీర్మానించి తే కాము రాజకీయంగా దెబ్బతిన్నట్టు ప్రధాని ఇందిరా గాంధి భావించడానికి హేతువు కానరావడం లేదని అన్నారు.

లోగడ ఆంధ్ర రాష్ట్రం వుండేదని, ప్రజలు దానిని నిర్వహించుకున్నారని, 1953 నుంచి 1956 వరకు రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామికంగా కాము నిర్వహించుకున్న రాష్ట్రాన్నే ఈ రోజున ఇవ్వవలసిందిగా అమెను ప్రజలు కోరుతున్నారని శ్రీ విశ్వనాథం అన్నారు.

ప్రజలు తనను రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకుని వున్నందుననే శ్రీమతి గాంధి ప్రధాని కాగలిగారని. అందువల్ల రాజ్యాంగ సమ్మతమైన తమ ప్రత్యేక రాష్ట్ర కోరికను ప్రజలు వ్యక్తం చేసున్నప్పుడు రాజ్యాంగబద్ధంగా ఆమె ప్రజలకు బద్ధురాలై వుండాలని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర సమస్యను ఇలా నానబెట్టడం ద్వారా శ్రీమతి గాంధి ప్రజలకు, వారి రాజ్యాంగ సమ్మతమైన వాంఛలకు హాని తలపెడుతున్నారని ఆయన హెచ్చరించారు. వెంటనే ప్రత్యేక రాష్ట్రం ఆమె ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా సాధారణ పరిస్థితి నెలకొల్పాలన్నారు.

తమ కోరికను ప్రధాని మన్నించేటట్టు ప్రజలు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఉద్బోధించారు.

తన నోరు మెదపకుండా నిర్ణయాన్ని వాయిదా వేయడంద్వారా ఆంధ్రలో అశాంతికి, దౌర్జన్యకాండకు తానే బాధ్యత వహించవలసివుంటుందని శ్రీమతి గాంధికి బాహాటంగా స్పష్టం చేయాలని శ్రీ విశ్వనాథం కోరారు. ఆలస్యంవల్ల మంచికంటే చెడు ఎక్కువ జరుగుతుందని హెచ్చరించారు.

తరువాత శ్రీయుతులు పసల సూర్యనారాయణరావు, గొట్టి లక్ష్మన్న, పి. రాజగోపాలనాయుడు ప్రభృతులుకూడా ప్రసంగించారు. తగిన కార్యక్రమాలద్వారా ప్రజలు ఉద్యమాన్ని ఉధృతంచేయాలని వీరు కోరారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్రం సాధించుకొనే వరకు ఉద్యమం విశ్రమించరాదని కోరారు. మహిళలు మరింతగా ముందుకు రావాలని కోరారు.

కడప జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రంగారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సభకు ముందు కడప జిల్లా మహిళా కార్యాచరణ సమితి, జిల్లా విద్యార్థి కార్యాచరణ సంఘం, జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం ఆధ్వర్యాన పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో అయిదువేల మంది ప్రజలు పాల్గొన్నారు.

హరియానా టీచర్ల సమ్మె విరమణ

చండీఘర్, మార్చి 15— హరియానాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నేడు ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ చేసిన విజ్ఞప్తిని మన్నించి నెలరోజులుగా జరుపుతున్న సమ్మెను విరమించడానికి నిశ్చయించారు.

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌దత్ శర్మ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ కోరికల గురించి సానుభూతితో పరిశీలించడానికి ముఖ్యమంత్రి హామీనిచ్చినట్టు తెలియజేశారు.

దాదాపు నలభై వేల మంది ఉపాధ్యాయులు ఢిల్లీ ఎద్దతి వేతనాల స్కేల్స్‌ను వర్తింపజేయాలని కోరుతూ ఆందోళన జరిపారు.

మణిపూర్‌లో ఇద్దరు మంత్రుల రాజీనామా

యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీనుంచి మరి ఏడుగురు కూడా

ఇంఫాల్, మార్చి 15— మణిపూర్ యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీనుంచి ఇద్దరు మంత్రులు, మణిపూర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మరి ఆరుగురు శాసనసభ్యులు నేడు రాజీనామా చేశారు. వారి రాజీనామాలకు కారణాలు తెలియలేదు.

లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ మహ్మద్ అలీముద్దీన్‌కు వీరుతమ రాజీనామా పత్రాలు పంపించారు. రాజీనామాలు చేసినవారిలో అభివృద్ధి శాఖ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి వున్నారు.

మణిపూర్ పీపుల్స్ పార్టీకి చెందిన నలుగురు సభ్యులు రాజీనామా చేశారు.

ఇది ఇలావుండగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ అదివో దాహో గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూకు లేఖవ్రాస్తూ రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పాటుకు తగిన మెజారిటీ అసెంబ్లీలో తమకు కలదని తెలిపారు.

60 మంది సభ్యులుగల మణిపూర్ అసెంబ్లీలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, ప్రోగ్రెసివ్ గ్రూపులకలసి 31 మంది సభ్యులు వున్నారని ఆయన పేర్కొన్నారు.

డ్యోనోపర్స్, మార్చి 14— అర్జెంటీనా జనరల్ ఎన్నికలలో పిరావిస్టుల తరపున ప్రెసిడెన్షియల్ అభ్యర్థి ఫెల్టర్ కాంపోరా మెజారిటీ స్థానంపొందారు. పరిశీలకుల దేశంలో ఎదేంద్లుగా వున్న సైనిక పాలన అంతం కానున్నదని అధికార సమాచారం తెలుపుతున్నది.

సమ్మె కొనసాగించడానికి బాపట్ల, పొన్నూరు సమితి ఉపాధ్యాయుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, మార్చి 15— రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య కాకినాడ పొన్నూరుసమితి మునిసిపల్ ఉపాధ్యాయ సంఘాలు ఈ నెల 12 వ తేదీన ఇక్కడ సమావేశమై సమ్మె కొనసాగించవలెనని తీర్మానించాయి.

ప్రెసిడెంట్ శ్రీ కె. కుమారస్వామి అధ్యక్షత వహించారు.

బాపట్ల సమితి టీచర్ల నిర్ణయం

బాపట్ల సమితి, పట్టణ ఉపాధ్యాయ సంఘాలు 13వ తేదీన ఇక్కడ సమావేశమై సమ్మె కొనసాగించడానికి నిశ్చయించాయి.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ డి. సీతారామయ్య సమ్మెచేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.

బాపట్ల,పొన్నూరు సమితులలో సుమారు 1200 మంది ప్రాథమికోపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ విభజన కోరుతూ సమ్మెచేస్తున్నారు.

పొన్నూరు సంఘం కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ, బాపట్ల సంఘం కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు తీర్మానాలను పత్రికలకు విడుదల చేశారు.

సమ్మెకు తిరుపతి ఉపాధ్యాయుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, మార్చి 15— తిరుపతి మున్సిపల్ ఎలిమెంటరీ, హైస్కూలు ఉపాధ్యాయులు సమావేశమై రాష్ట్ర సంఘం పిలుపునిచ్చినట్లు ఈ నెల 15 వ తేదీ నుంచి 18 వ తేదీవరకు సమ్మె కొనసాగించడానికి నిశ్చయించారు.

చిత్తూరు జిల్లాలో స్కూల్సు ప్రారంభం

చిత్తూరు జిల్లాలో పాఠశాలలు 12 వ తేదీన ప్రారంభమైనాయి. తిరుపతిలో కొంత పాఠశాలలకు విద్యార్థులు చాలా తక్కువగా హాజరైనారు. రెండవ రోజున అయిదు హైస్కూల్స్, 15 ప్రాథమిక పాఠశాలలు తెరిచారు.

క్రమంగా అట్టెండెన్స్ పెరుగవుతున్నది.

కాలేజి టీచర్ల వేతనాల సవరణ

ఆంధ్రప్రాంతం ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 15— కాలేజి, యూనివర్సిటీ అధ్యాపకుల జీతాల గురించి ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి పరిశీలించి, కొత్త సిఫారసులు చేయుగలమని హామీ నిచ్చి పున్నప్పటికీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌వారు ఏదేళ్ళు గడచిన తర్వాత కూడా ఏ విధమైన ప్రతిపాదనలు చేయకపోవడం కారణం దీర్ఘాంతం కలిగించినట్టు ఆంధ్ర ప్రాంతం గవర్నమెంట్ కాలేజి టీచర్ల అసోసియేషన్ నేడొక ప్రకటనలో తెలియజేసింది.

కాలేజి, యూనివర్సిటీ అధ్యాపకులకు కాలమిచ్చియంతా కూడిన ఒకవిధమైన జీతాల స్కేల్స్‌ను సిఫారసు చేయవలసిందిగా కమిషన్ వారిని అసోసియేషన్ కోరింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి కె. ఎన్. రాజ్ కమిటీ సూచించిన విధంగా అధ్యాపకుల శక్తిసామర్థ్యాలు, విద్యాసంస్థలలో క్రమశిక్షణ పెంపొందడానికి ప్రతిబంధకంగా వున్న పెత్తందారీ పద్ధతిని రద్దుచేయాలని కూడా అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడగలదనే అభిప్రాయంతో కాలేజి, యూనివర్సిటీ టీచర్ల జీతాలు పెంచే విషయమై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చేసిన సిఫారసులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం అవిచ్ఛిన్నతిపట్ల అసోసియేషన్ తన అసంతృప్తి ప్రకటించింది.

పి. డబ్ల్యు. డి. జీపు దహనం

నెల్లూరు, మార్చి 15— పి డబ్ల్యు. డి. ఇరిగేషన్ బ్రాంచికి చెందిన ఒక జీపును గ్యారేజీలో వుండగనే ఎవరో నిప్పు పెట్టి పిన్న తగులపెట్టారు. జీపు తలుపులు లాక్ చేసివున్నాయి. కారణం తెలియదు. జీపు పూర్తిగా తగులబడిపోయింది. ఇంజను ధ్వంసమైంది.

పోలీసులు. షైర్ పర్వీసు వెంటనేవచ్చి మంటలు ఆర్పివేశారు. విచారణ జరుగుతున్నది.

ఆంధ్రరాష్ట్రం సిద్ధించే వరకు సమ్మె కొనసాగింపు

కడపజిల్లా ఎన్. జి. ఓ.ల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, మార్చి 15— కడపజిల్లా ఎన్ జి. ఓ.ల సంఘం నిన్న ఇక్కడ సమావేశమై, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుకు అంగీకరించేంత వరకు సమ్మె కొనసాగించాలని నిర్ణయిస్తూ తీర్మానించింది. శ్రీ బి. వి. రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరింది.

పోలీసు కాల్పులలో మృతి చెందినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరింది. క్రిమినల్ కేసులతో సహా ప్రభుత్వోద్యోగులపై కక్షసాధింపు చర్యలు ఉపసంహరించుకోవాలని కోరింది.

శ్రీ శరీన్ ప్రకటనపై విమర్శ

ఆంధ్ర లాయర్ల కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. రామమూర్తి ఒక పత్రికా ప్రకటనచేస్తూ, కడప బార్ అసోసియేషన్ మార్చి 12 నుంచి కోర్టులకు హాజరుకావడానికి నిర్ణయించుకొన్నారని ఆలిండియా రేడియో, గవర్నర్ సలహాదారు శ్రీ శరీన్ చేసిన ప్రకటనలను ఖండించారు.

నిజానికి కడప అసోసియేషన్ మార్చి 25 వరకు కోర్టులు బహిష్కరించాలని నిర్ణయించినదని ఆయన అన్నారు. తప్పుడు ప్రచారం. వార్తలు ప్రభుత్వం ప్రతిష్టను గాని, రేడియో ప్రతిష్ఠను గాని పెంచజాలవని అన్నారు. ఇట్టి ప్రచారం వల్ల ప్రజల నిర్వాసం కోల్పోవలరని అన్నారు.

ఇప్పటికైనా తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని శ్రీ శరీన్‌కు, హైదరాబాద్ రేడియో డైరెక్టర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

కేంద్రం నాయకులకు అంతుపొంతు లేని వ్యవధి కల్పించడం ద్వారా ఆంధ్రప్రజల ధైర్యస్థైర్యాలతో చెలగాటమాడవలదని ఆయన ఆంధ్ర ప్రదేశ్ కార్యాచరణ సమితి నాయకులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి కూడా విజ్ఞప్తి చేశారు.

వ్యవధి పేరుకొని, ఆంధ్రలో అంతర్యుద్ధం లేవడానికి సమైక్యతావాదులకు నైతికపరంగా సమకూర్చినట్టు ద్వారా ఆంధ్రోద్యమాన్ని నాశనం చేయడానికి కేంద్ర నాయకులు నిర్ణయించుకున్నారని ఆయన ఆరోపించారు.

ఈ విషయాన్ని చీరాల, తెనాలి ఘటనలు సూచిస్తున్నవని అన్నారు. ఆంధ్ర సమస్యను కాంగ్రెసు పార్టీ స్వంత వ్యవహారంగా చూడరాదని, రాజకీయ పార్టీలకు అతీతమైన దిగా చూడాలని ఆయన అన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు అపరిమితంగా పెరుగుదల

తూర్పు గోదావరి జిల్లా ప్రజల దురవస్థ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 15— ముందెన్నడూ ఎరుగని రీతిలో నిత్యావసర వస్తువుల ధరలు అపరిమితంగా పెరిగిపోవడంవల్ల కాకినాడలోను. తూర్పుగోదావరి జిల్లాలోని తదితర ప్రాంతాలలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. అయితే, ముతకబియ్యం ధరమాత్రం హద్దులేకుండా, ఎప్పటి వలెనే కిలోకు 1.15 నుంచి 1.30 పైసల మధ్య వున్నది.

మామూలుగావుండే వ్యాగెన్ల కొరతతో పాటుగా ప్రత్యేకాంధ్ర ఉద్యమంవల్ల రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు దెబ్బతినడంవల్ల కాయధాన్యాల ధరలు పెరగడం, వినియోగదారులు తరచుగావాడే వస్తువులు రావడంలో విలంబన జరుగుతున్నట్టు వర్తకులు చెబుతున్నారు.

వంటనూనెల ధర కిలోకు రెండున్నర రూపాయల చొప్పున పెరుగగా, పప్పుల ధరలు రూపాయి చొప్పున పెరిగాయి. కొత్తపంట మార్కెట్‌లోకి రాగానే ధరలు తగ్గగలవని డీలర్లు చెబుతున్నారు.

అయితే, ధరలు ఆందోళనకు ముందు వున్న స్థాయికి రాకపోవచ్చు. ధరల విషయంలో ఇది సాధారణ విషయమే.

నూలు ధర అపరిమితంగా పెరిగిపోవడంతో జిల్లాలోవున్న దాదాపు 20 వేల మంది పెడికలకు చేనేత కార్మికులు తీవ్రంగా దెబ్బతిన్నారు.

సభలు—సమావేశాలు

విజయవాడ, మార్చి 15— ఆంధ్ర సేన అధ్యర్యాన తెన్నేటి గ్రామంలో మార్చి 17 వ తేదీ రాత్రి ఏడు గంటలకు బహిరంగ సభ జరుగుతుంది. సినీనటుడు శ్రీ కె. జగ్గయ్య, శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగిస్తారు.

పెక్కు రంగాలలో ఇండియాకు రష్యా సహాయం

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15— రాగి, అల్యూమినియం వనరుల అభివృద్ధి, బొగ్గు, విలాయితి ఉక్కు కర్మాగారాల విస్తృత పథకం పెక్కు రంగాలలో ఇండియాకు సహాయం అందించగలనని రష్యా సంసిద్ధత ప్రకటించినదని ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ మోహన్‌కుమార మంగళం నేడు లోకసభలో తెలిపారు.

పాక్ అణుశక్తి కమిషన్ కృషి

పాకిస్తాన్ అణుశక్తి కమిషన్ తన కార్యకలాపాలన్నింటినీ సమీక్షించుకుని, కొత్త కార్యక్రమం రూపొందించుకున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో నేడు కమిషన్ చైర్మన్ మాటలు ఉటంకిస్తూ చెప్పారు.

పాక్ కమిషన్ పథకంలో అణువిద్యుత్శక్తి అభివృద్ధి, వ్యవసాయం, వైద్య రంగాలలో అణుశక్తి వినియోగం కూడా వున్నదనీ ఆమె చెప్పారు.

ఈ పథకానికి సైనిక దీప్తా ప్రాధాన్యం ఏమైనా వున్నదా అని ప్రశ్నించగా మనకు తెలిసినంతవరకు లేదని అన్నారు.

ఇండో - పాక్ సంబంధాలు

పాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15— ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి పాకిస్తాన్‌లో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఇండియా అభిలషిస్తున్నదని రేడియో ఆస్ట్రేలియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ్‌సింగ్ చెప్పినట్టు రేడియో పాకిస్తాన్ నిన్న పేర్కొన్నది.

మధుర వద్ద ఆయిల్ రిఫైనరీ నిర్మాణం

ఇండియా, రష్యాల మధ్య సహకారం

మాస్కో, మార్చి 15— ఇండియాలో మధుర వద్ద పెట్రోలియం శుద్ధి కర్మాగారం నిర్మాణ విషయంలోను, ఇతర ఎడువుల ఫ్యాక్టరీల నిర్మాణంలోను సహకారం పరస్పరమై, సోవియట్ యూనియన్ మధ్య నిన్న ఇక్కడ చర్చలు ప్రారంభమైనాయి.

కడచినెలలో ఇండియాలో ఉభయపక్షాలమధ్యకుదిరిన ఖరారునామా అనంతరం ఈ చర్చలు ప్రారంభమైనాయి.

రాశిఫలం

16–3–1973 — శుక్రవారం

శ్రీ పరీధావి ఫాల్గుణ శుద్ధ ద్వాదశి. త్రయోదశి శుక్రవారం. ఆశ్లేష, మఘ నక్షత్రాలు; శుభకార్యాలకు పనికి వచ్చే రోజుకాదు.

మేషం: ఈ రోజు ప్రోత్సాహదాయకంగా వుంటుంది. మీరు తలపెట్టిన పనులు పరిఘాటంగా ముందుకు సాగుతవి. డబ్బు విషయంలో అంత తృప్తి కనబడదు. మధ్యాహ్నం తరువాత హుషార్.

వృషభం: మీ బాధ్యతలు పెరుగుతవి. డబ్బు ఇబ్బందు లెక్కువ. అయినా నేర్పుతో దిద్దుకుపోతారు. లాభాలు తలచెత్తుతవి. వ్యవహారాలలో అనుకూలత వుంటుంది.

మిథునం: మీరు యెంతో యుక్తితో మెలగుతారు. అయినా మధ్య మధ్య సాధ్యంకాని చిక్కులు వస్తూవుంటవి. పనిపాటలలో ధాన్తులను ఎన్నుకొనడంలో పొరపాట్లు జరుగుతవి.

కర్కాటకం: ఈ రోజు మధ్యాహ్నందాకా డబ్బు విషయంలో దైన్యోత్సాహాలు కనబడుతవి. కాని, మధ్యాహ్నం తరువాత కొంత బేజారుగా వుంటుంది. విద్యా విషయంలో విరుత్సాహం.

సింహం: విష్ణువియమాలతో దైవకార్యాలు నిర్వహిస్తారు. బుద్ధిబలం చాలా బాగుంటుంది. సుఖం అన్నదాని మీద ఉత్సాహంకనబడదు. ఆరోగ్యం బాగుండకపోవచ్చు.

కన్య: ఈ రోజు ఎక్కువ బేజారుగా వుంటుంది. ప్రతికూల వాతావరణమెక్కువ. ఖరీదయిన వస్తువులు పోవడమో, చెడిపడమో జరుగుతుంది. డబ్బు ఇబ్బందులున్నా ఎక్కువ.

తుల ముఖ్యమైన ప్రయత్నాలలో ప్రతికూలత ఎక్కువ. పనిహిత బంధుమిత్రులు ముఖ్యమయిన సందర్భాలలో సహాయభూతంగా మాట్లాడరు. ఆలోచనలు స్ఫురింపవు.

వృశ్చికం: ఈ రోజు విజయవంతంగావుంటుంది. చేతకాని పనులలో ప్రవేశించవద్దు. ఆస్తి, వస్తువులు మొదలైనవి కొనే ప్రయత్నాలు ఈ రోజు నెరవేరే అవకాశం వుండదు.

ధనస్సు: ధైర్యంతో పనులు నిర్వహించగలుగుతారు. మాటలలో మీలో కొంత విరుత్సాహం కనబడుతుంది. దానిని మెదుటివారు ఒక లోటుగా పరిగణిస్తారు. మీరు గెలుస్తారు.

మకరం: విరుత్సాహకరమైన రోజు. మిమ్ములను పనులకు ప్రేరేపించినవారు వ్యర్థులవుతారు. మిమ్ములను వదలివేస్తారు. అందువల్ల మీకు కొంత యిబ్బంది కలుగుతుంది.

కుంభం: విందులలో వినోదాలలో ఈ రోజు ఆనందంగా గడుస్తూ వుంటుంది. అయినా, మనస్సులో చిక్కుల కలత వుంటుంది. వ్యవహారాలలో హుషార్.

మీనం: ఈరోజు ప్రతిక్షణం వ్యతిరేకతలను ఎదుర్కొంటూ వుండవలసి వస్తుంది. శరీరశ్రమ యెక్కువ. కుటుంబంలో వస్తువులు, మందులు మొదలైనవి కొంటారు.

—"మిహిరశ్రీ"

నెల్లూరులో కాలేజీల పునఃప్రారంభం

తరగతులకు విద్యార్థుల గైర్‌హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 15— నెల్లూరులో నేడు కాలేజీలన్నింటిని తెరచారు. అధ్యాపకులు హాజరైనారు కాని విద్యార్థులు మాత్రం హాజరుకాలేదు. కాలేజీల మెయిన్ గేట్లవద్ద విద్యార్థులు పికెటింగ్ చేశారు.

30 వ తేదీవరకు తాము తరగతులకు హాజరు కాబోమని నెల్లూరు విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ డి. మధుసూదనరెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

నెల్లూరులో హైస్కూల్స్ 12 వ తేదీ నుంచి తెరిచారు. అధ్యాపకులు, విద్యార్థులు హాజరౌతున్నారు, కాని ఈరోజు ఆంధ్ర సేన, సంఘర్ష సమితికి చెందిన కార్యకర్తలు పికెటింగ్ చేసి, హైస్కూల్స్ నుంచి విద్యార్థులను బయటకు రావలసిందిగా కోరగా అందరూ వెలుపలికి వచ్చారు.

ఉదయగిరిలో సమైక్యతావాదుల ఊరేగింపు

ఉదయగిరిలో నిన్న సాయంత్రం సమైక్యతావాదులు పెద్దఊరేగింపు జరిపి, ఆ తరువాత బహిరంగసభ జరిపారు.

ఈ ఊరేగింపులో మాజీ మంత్రి అసం వెంకటరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ శ్రీ చెంచు రామయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

ఊరేగింపు వెంట సి.ఆర్.పి. వ్యానులు వున్నాయి.

సమైక్యవాదుల సభకు నాయకులు హాజరు కాకుండా చేయడానికి ఉదయగిరి సమీపంలో రోడ్డు మీద ఒక తూమును ఎవరో బద్దలు కొట్టారు.

వేర్పాటువాదుల సభ

ఉదయగిరిలో నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని బలపరిచేవారి ఆధ్వర్యాన ఒక బహిరంగసభ జరిగింది.

ప్రత్యేక తెలంగాణాకై శాంతియుత పోరాటం

వరంగల్ సభలో విద్యార్థి నాయకుల పునరుద్ఘాటన

వరంగల్, మార్చి 15— విద్యార్థి కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో మొన్న రాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ప్రత్యేక తెలంగాణా కోసం శాంతియుతంగా పోరాటాన్ని కొనసాగించాలన్న తమ నిర్ణయాన్ని విద్యార్థి నాయకులు పునరుద్ఘాటించారు.

రాష్ట్ర రాజధానిని స్వేచ్

ఇండియా, పాకిస్తాన్‌లకు ఆయుధాల సప్లయి: అమెరికా ఆంక్ష సడలింపు

వాషింగ్టన్, మార్చి 14—

ఇండియా, పాకిస్తాన్‌లకు ఆయుధాల సప్లయిపై లోగడ విధించిన ఆంక్షలను అమెరికా నేడు సడలించింది. ఆ విధంగా పాకిస్తాన్‌కు సైనిక సిబ్బంది రవాణా వాహనాలు, సైనిక పరికరాల విడి భాగాలు, పారాచూట్స్, విమానాల ఇంజన్‌లు సప్లయికి మార్గం సుగమమైనది.

ఉపఖండంలో సైనిక బలాబలాల విస్తృతిని నిర్బంధాటు చేయడానికి అమెరికా ఈ చర్యను గైకొన్నది. ఇండియాకు సోవియెట్ యూనియన్ ఆయుధాలను సప్లయి చేయడంలో ప్రధాన భాగస్వామి అయిందని అమెరికా విదేశాంగ శాఖ అధికారులు అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లకు అమెరికా ఆయుధాలు విడి భాగాల సప్లయికి నిర్ణయించింది.

1971లో ఈ ఆంక్షలను విధించారు.

"ఆత్మహత్యా సదృశం"

జనసంఘ్ నుంచి తనను తొలగించడంపై శ్రీ మథోక్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 14— పార్టీ నుంచి తనను తొలగించడం ఆత్మహత్యా సదృశమని ఋజువుకాగలదని జనసంఘ్ నాయకత్వాన్ని శ్రీ బలరాజ్ మథోక్ హెచ్చరించారు. అయితే, తాను ప్రస్తుతానికి కొత్త పార్టీ నెలకొల్పడం కాని, ఇతర పార్టీలలో చేరడంకాని చేయనని ఆయన అన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నాడన్న ఆరోపణపై నిన్ననే పార్టీ నుంచి తొలగించబడిన శ్రీ మథోక్ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ, "తనను తొలగించడమంటే ఏమీ లేదన్నారు".

జనసంఘ్ సిద్ధాంతాలలోనే వుంటూ, ఇతరపార్టీలతో, కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్య ఫ్రంట్ ఏర్పాటుకు కృషి చేయగలనని ఆయన చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం

ప్రభుత్వ ప్రకటన

భోపాల్, మార్చి 14— గోధుమ టోకు వ్యాపారాన్ని తక్షణం స్వాధీనం చేసుకుంటున్నట్టు మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

రాష్ట్ర విధానసభలో ఆహార శాఖమంత్రి శ్రీ వి. ఆర్. ఉకే ఒక ప్రకటనచేస్తూ, లైసెన్సువున్న చిల్లర వ్యాపారస్తులు, చౌకదుకాణాలద్వారా విక్రయదారులకు గోధుమ అమ్మకం జరుగుందని చెప్పాడు.

చిల్లర వ్యాపారస్తులకు ఒక్కొక్కసారి పది క్వింటాళ్ళ గోధుమలు మాత్రమే ఇస్తామని చెప్పారు. రైతుల వద్దనుంచి ప్రభుత్వం సేకరిస్తున్న ధరకే, చిల్లర వర్తకులకు కూడా సరఫరా చేయగలమని ఆయన చెప్పారు.

షెడ్యూలు కులాల హక్కుల రక్షణ సంఘం

నూతన కార్యవర్గం ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 15— షెడ్యూలు కులాల హక్కుల రక్షణ సంఘం ఏడవ వార్షిక సమావేశం గత ఆదివారం ఇక్కడి అబిడ్స్ హిందూభవన్‌లో జరిగింది. శ్రీ ఎన్. ఆర్. పోకాల అధ్యక్షత వహించారు.

ప్రధాన అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ కె. చంద్రయ్య విచ్చేశారు. శ్రీ జి. రామస్వామి ప్రభృతులు ప్రసంగించారు.

ప్రధాన కార్యదర్శి సంఘం కార్యకలాపాలను, 1972 వ సంవత్సరపు ఆదాయ వ్యయాలను వివరించారు.

1973 సంవత్సరానికి నూతనకార్యవర్గం ఎన్నికయింది.

'సేనల'కు ఇరువురు ప్రజాప్రతినిధులవిజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని నిరాకరించుకునేందుకు జేసే కృషిని చెడగొట్టవద్దని పార్టీ పెంటు సభ్యుడు శ్రీ వి. పాపిరెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ డి. రామగోపాలరెడ్డి మొన్న అన్ని యువజన సంస్థలకు, 'సేనల'కు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ యువజనుల పైభరి వాగ్దానాలు వెలుగా సాగుతున్న మహోద్యమాన్ని చీల్చడానికి సమైక్యతావాదులకు మంచి అవకాశం ఇచ్చిందని వారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టుల కుట్రలో తాము భాగం కాదని, అసంఖ్యాకమైన సేనలు ప్రకటించడానికి సిద్ధపడితే తాము సంతోషించగలమని వారు పేర్కొన్నారు.

వైద్య పథకాలకోసం అయిదు కోట్ల రూపాయలమేరకు వివిధ సూలు చేసే నిమిత్తం ప్రత్యేకమైన లాటరీని ప్రారంభించే ప్రతిపాదన గురించి తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు మార్చి 13వ తేదీన ఆరోగ్యమంత్రి శ్రీ అంబాజగన్ అసెంబ్లీలో ప్రకటించారు.

అవనిగడ్డలో 144వ సెక్షన్

ఈ నెల 13 నుంచి 18 వరకు

బందరు, మార్చి 14— ఈ నెల 12 వ తేదీన అవనిగడ్డలో ప్రత్యేకవాదుల ఊరేగింపుపై పోలీసు కాల్పుల అనంతరం ఏర్పడిన ఉద్రిక్తతదృష్ట్యా 13 వ తేదీ నుంచి 18 వరకు 144 వ సెక్షన్ విధించినట్టు అధికారవర్గాలు పేర్కొన్నాయి.

చిత్ర నిర్మాణంలో హిందీకి అగ్రస్థానం

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 14— ఇండియాలో 1972 వ సంవత్సరంలో వివిధ భాషలలో నిర్మించిన చిత్రాల సంఖ్యలో హిందీ చిత్రాలకు అగ్రస్థానం లభించింది.

సమాచార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ధరమ్‌వీర్ సిన్హా నేడు ఈ విషయాన్ని లోకసభలో తెలియజేశారు.

దేశం మొత్తంమీద 1972 లో 413 చిత్రాలు నిర్మాణంకాగా, 127 హిందీలోను, 77 తమిళంలోను, 73 తెలుగులోను నిర్మించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి సమస్య

అమెరికాకు అధికారరీత్యా ఇండియా నిరసన

ఢాకా వర్గాలలో ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 14— పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాల సప్లయి చేయాలన్న ప్రతిపాదనపట్ల అమెరికా ప్రభుత్వానికి తన ఆందోళనను ఇండియా అధికారరీత్యా ఢిల్లీలోను, వాషింగ్టన్‌లోను తెలియజేసింది.

అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయినిహాన్‌ను విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ నేటి సాయంత్రం పిలిచింది. విదేశవ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్ శ్రీ మొయినిహాన్‌తో సుమారు 45 నిమిషాల సేపు చర్చలు జరిపారు.

వాషింగ్టన్‌లోని భారత దౌత్య అధికారులు ఈ విషయంపై భారతదేశపు అభిప్రాయాలను అమెరికావిదేశాంగ శాఖకు తెలియజేశారు.

విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్ళి వచ్చిన తరువాత శ్రీమొయినిహాన్ విలేకరులతో మాట్లాడుతూ, చర్చలు "చాలా స్నేహపూరిత వాతావరణంలో" జరిగాయని చెప్పారు. అన్ని విషయాలను గురించి ఆ సమయంలో చర్చించామని, ఇంతకంటె చెప్పడం పరియైనదికాదని ఆయన అన్నారు.

భారత దేశంపై పాకిస్తాన్ గతంలో చేసిన దురాక్రమణ చరిత్రనుబట్టి, ఆ దేశానికి ఆయుధాల సప్లయి చేయడంవల్ల, భారతదేశపు భద్రతకు మరి ఒకసారి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని శ్రీ కేవల్ సింగ్ అమెరికా రాయబారికి చెప్పారు.

ఢాకా వర్గాలలో ఆగ్రహావేశాలు

ఢాకా, మార్చి 14— పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధాలు సప్లయి చేయాలన్న అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనపట్ల ఇక్కడ అధికార, అనధికార వర్గాలలో తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లడయ్యాయి.

విదేశ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు ఇ. ఎన్. ఎ. విలేకరితో నేడు మాట్లాడుతూ ఆ చర్య ఉపఖండంలో పరిస్థితిని మరింత క్లిష్టం మాత్రం చేస్తుందని అన్నారు.

ఉపఖండంలో శాశ్వత శాంతి ఏర్పాటు ప్రయత్నానికి పాకిస్తాన్‌ను సాయుధం చేయడం అడ్డంకిగా వుంటుందని ఆయన చెప్పారు.

ఆ ప్రతిపాదనపట్ల రాజధానిలోని రాజకీయ వర్గాలు కూడా ఆందోళన వెలిబుచ్చాయి.

యువజన కాంగ్రెసు రాష్ట్ర కార్యవర్గ సమావేశం

22 న విజయవాడలో

విజయవాడ, మార్చి 14— శాసన సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ వసంత నాగేశ్వరరావు కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసుకు చెందిన వివిధ నాయకులతో సంప్రతింపులు జరిపిన తర్వాత ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు ఇక్కడ గాంధీ కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు భవనంలో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించినట్టు ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటరమణారెడ్డి విన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి చర్చించనున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ సమావేశానికి సభ్యులందరు తప్పక హాజరుకావలసిందిగా ఆయన కోరారు.

'నాయకులు జరిపే చర్చలు శ్రీ ఐ. బి. తోనే జరగాలి'

శ్రీ శ్రీరాములు ఢిల్లీ పయనంపట్ల హైదరాబాద్ ఎన్.జి.ఓ.సమావేశంలో ప్రతినిధుల వ్యతిరేకత

హైదరాబాద్, మార్చి 14— తమ సమ్మె విషయంలో నిర్ణయం చేయడానికి సంబంధించి, రాష్ట్ర, కేంద్ర నాయకులతో తమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. వి. రామకృష్ణారావు మాత్రమే చర్చలు జరపాలని ఆంధ్ర ఎన్. జి. ఓ. ప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తల సమావేశం విజ్ఞప్తి చేసింది.

నిన్న ఇక్కడ జరిగిన ఈ సమావేశం, ఢిల్లీ చర్చలలో ఏ విధంగాను శాసనసభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు పాల్గొనడాన్ని వ్యతిరేకించింది.

ఎన్. జి. ఓ.లు అవసరమైతే అరెస్టయినా సరే, లెజిస్లేటరు రాజీనామా చేయడంద్వారా రాజ్యాంగ సంక్షోభం సృష్టించాలని వత్తిడి చేసి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేయాలని సమావేశం నిశ్చయించింది.

ప్రత్యేకాంధ్ర కోరుతూ ఆంధ్ర ఎన్. జి. ఓలు చేస్తున్నసమ్మె నేటికి 97వ రోజుకు చేరుకుంది.

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌కు నెహ్రూ సాహిత్య అవార్డు

న్యూఢిల్లీ, మార్చి 14— నెహ్రూ సాహిత్య అవార్డు 1971 వ సంవత్సరానికి శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌కు లభించింది. దేశంలో అక్షరాస్యత పెంపొందించడానికి ఆమె చేసిన కృషికి లభించిన ఈ అవార్డును శ్రీ వి. వి. గిరి బహూకరించారు.

ఈ అవార్డును భారత వయోజన విద్యా సంస్థ నెలకొల్పింది.

దేశంలో సాంఘిక, వయోజన విద్యాభివృద్ధికి శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఎనలేని సేవ చేశారు.

ఈ సందర్భంగా శ్రీ గిరి ప్రసంగిస్తూ, దేశంలో పది సంవత్సరాలలో నిరక్షరాస్యతను పారద్రోలడానికి పటిష్ఠమైన పథకాలు రూపొందించవలసిన అవసరాన్ని వక్కాణించారు.

బోగస్ ముల్కీ సర్టిఫికెట్ల గురించి విచారణ

జరిపే హక్కు మేజిస్ట్రేట్లకు లేదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 14— విజాం విధించిన ముల్కీ నిబంధనల ప్రకారం బోగస్ ముల్కీ సర్టిఫికెట్ విషయంలో విచారణ జరిపే అధికారం మేజిస్ట్రేట్లకు లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

తెలంగాణా ఎన్. జి. ఓ యూనియన్ తయారుచేసిన బోగస్ సర్టిఫికెట్‌దారుల జాబితా ప్రాతిపదికగా, ప్రభుత్వంవిచారణకు పూనుకోవడం "అత్యంత విచారకరమని" హైకోర్టు పేర్కొన్నది.

తన ముల్కీ సర్టిఫికెట్ల విషయంలో దర్యాప్తు నిమిత్తం గద్వాల్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ముందు హాజరవాలన్న నోటీసును సవాలుచేస్తూ గద్వాల్‌లో వ్యవసాయ శాఖకు చెందిన శ్రీ ఆర్. శ్రీహరిరావు పెట్టుకున్న రిట్ పిటిషన్‌పై జస్టిస్ శ్రీ ఎం. కృష్ణారావుపై తీర్పు చెప్పారు.

జడ్జి ఆ నోటీసును త్రోసిపుచ్చారు. ప్రభుత్వం అట్టి కేసులో దర్యాప్తు జరపాలని భావిస్తే, మోసంచేసిన ఆరోపణపై క్రిమినల్ కేసు పెట్టుకోవచ్చునని కోర్టు సూచించింది.

ఆ కేసులో, సర్టిఫికేటు మంజూరు చేసిన అధికారులు దర్యాప్తు జరపాలని కోర్టు అభిప్రాయం వ్యక్తంచేసింది.

ఇంటర్మీడియెట్ అభ్యర్థుల దరఖాస్తులు

ప్రభుత్వ ప్రతినిధి వివరణ

హైదరాబాద్, మార్చి 14— ఇంటర్మీడియెట్ పరీక్షలు తెలంగాణా ప్రాంతంలో వ్రాయగోరే ఆంధ్ర ప్రాంతం విద్యార్థులు తమ దరఖాస్తులపై రాష్ట్ర విద్యాశాఖకు చెందిన ఏ గెజిటెడ్ అధికారుచేతనైనా సంతకం పెట్టించుకొనవచ్చని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఒక ప్రకటనలో స్పష్టీకరించారు.

ఇంటర్మీడియెట్ బోర్డు ఈ విషయంలో తొలుత చేసిన ప్రకటన ప్రకారం ఇంటర్మీడియెట్ అభ్యర్థి తన దరఖాస్తుపై తాను చదువుతున్న కాలేజి ప్రిన్సిపాల్‌నుంచి కాని, తన జిల్లా విద్యాధికారినుంచి కాని సంతకం చేయించుకొనవలసివుంది.

కేరళ గవర్నర్ ప్రసంగంపై తీర్మానం

కొలది ఓట్ల తేడాతో అసెంబ్లీచే ఆమోదం

తిరువనంతపురం, మార్చి 14— గవర్నర్ ప్రసంగానికి వచ్చిన అభినందన తీర్మానాన్ని కేరళ శాసనసభ నేడు 68—60 ఓట్ల తేడాతో ఆమోదించింది.

నల్లుడు పత్యులు గైర్‌హాజరయారు.

నెరు హాజరైనవారిలో ఇటీవల సి.పి.ఎం. కాంగ్రెస్, సోషలిస్టు పార్టీలతో ఏర్పడిన "యునైటెడ్ సోషలిస్టు ఫ్రంట్"కు చెందిన ముగ్గురు సభ్యులు, సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కె. ఎం. సూపే వున్నారు.





నెలరోజులలో ఎరువుల వాణిజ్య సంస్థ పునర్నిర్మాణం

లోకసభలో మంత్రి శ్రీ బారువా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 14— భారత ఎరువుల వాణిజ్య సంస్థను నెలరోజుల లోపల పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి. కె. బారువా నేడు లోకసభలో ప్రకటించారు. ప్రభుత్వరంగంలోని ఈ ప్రధాన సంస్థ పని విధానాన్ని సభ్యులు పరుసగా విమర్శించడంతో మంత్రి ఈ ప్రకటన చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అదల్ సింగ్, మరి నలుగురు సభ్యులు ఆ వాణిజ్య సంస్థ ఎరువులను బ్లాక్ మార్కెట్టు చేస్తున్నట్టు వచ్చిన వార్తలపై తెచ్చిన సావధాన తీర్మానంపై చర్చలో, ఈ కుంభకోణంలో ధనస్వాములైన అధికారులను సస్పెండ్ చేయకుండా, నెలవుమీద ఎందుకు వెళ్ళనిచ్చారని పలువురు సభ్యులు మంత్రిని ప్రశ్నించారు. రికార్డులను మారుస్తారేమోనన్న భయాన్ని వారు వెల్లడించారు.

ఈ విషయంపై విచారణకు ఫిబ్రవరి 24న కేంద్ర దర్యాప్తుసంస్థకు అప్పగించినట్టు శ్రీ బారువా చెప్పారు. ఆ సంస్థం నిష్పక్షిక అందరినీ కఠినచర్యతీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

ఎరువుల వాణిజ్య సంస్థలో కొన్ని లోపాలు వున్నాయని, వాటిని తొలగించాలని తాను చెప్పే మాటలకంటె తాను తీసుకొనే చర్యకోసం వేచివుండవలసిందని మంత్రి కోరారు.

వ్యాపారస్తులదగ్గరనుంచి వ్యాగన్‌కు ఎనిమిదివేలరూపాయలు అక్రమంగావసూలుచేసినట్టు సస్పెన్స్ అకౌంటును గురించి ప్రశ్నలు వచ్చాయని, రికార్డులలో వాణిజ్య సంస్థ వ్యాగన్‌కు ప్రీమియంక్రింద 4000 వేల రూపాయలు వసూలుచేసినట్టు వున్నదని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, మైసూరుకు చెందిన వ్యాపారస్తులు పెక్కుమంది వారికి సప్లయి చేసిన ఎరువులకు ధనం చెల్లించలేదని వాణిజ్య సంస్థ తనకు తెలియజేసిందని శ్రీ బారువా చేసిన ప్రకటనలో తెలియజేశారు.

1972 అక్టోబరులో ఒక కార్యక్రమం రూపొందించడం జరిగిందని, దాని ప్రకారం బకాయిపడిన వ్యాపారస్తులకు సింగ్రీ ఎరువుల ఫ్యాక్టరీనుంచి అమోనియంసల్ఫేట్ లేక అమోనియంసల్ఫేట్ నైట్రేట్ సప్లయిచేయాలంటే, పాత బకాయిని పూర్తిగా చెల్లించాలి లేదా అమోనియం సల్ఫేట్ వ్యాగన్‌కు 4 వేల రూపాయల చొప్పున, అమోనియం సల్ఫేట్ నైట్రేట్‌కు వ్యాగన్‌కు1600 కాని, 1200 రూపాయలుకాని చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు.

బకాయిపడిన వ్యాపారస్తులు వ్యాపారం మానివేసే, ప్రత్యామ్నాయ కార్యక్రమం రూపొందించారు. ఈ కార్యక్రమం అమలు జరపడంవల్ల సుమారు మూడులక్షల రూపాయలు వసూలు అయిందని వివరించారు.

డిసెంబరులో అటువంటి చర్యలు యాజమాన్యం దృష్టికి వచ్చాయని, విచారణ ప్రారంభమైందని, ఇకముందు అటువంటి చర్యలను విలువుపడ చేయవలసిందని అందుకు సంబంధించిన అధికారులకు అదేశాలు జారీ చేయడం జరిగింది.

ఆ వ్యక్తులను ఎందుకు అరెస్టు చేయలేదని శ్రీ ఆర్. ఎస్. పాండే ప్రశ్నించారు.

స్టేట్ బ్యాంకి సూపర్‌వైజింగ్ ఆఫీసర్ల సంఘం కార్యవర్గం

హైదరాబాద్, మార్చి 15— స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా సూపర్‌వైజింగ్ ఆఫీసర్ల సంఘం హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులుగా శ్రీ పి. కోటయ్య ఎన్నికయ్యారు.

శ్రీ వి. మాధవరావు ప్రధాన కార్యదర్శి, ఇ. మంగయ్య కోశాధికారిగా ఎన్నికయ్యారు. పోస్టల్ బ్యాలట్ ద్వారా జరిగిన ఈ ఎన్నికల ఫలితాలను విజయవాడలో ఈ నెల 11న జరిగిన ఏకైక వార్షిక సమావేశంలో ప్రకటించారు.

బయ్యారంలో ఇనుపరాతి గనులు

పరిశీలనకు ఎం.ఎల్.ఎ. సూచన

బయ్యారం, మార్చి 15— శాసనసభ్యులు శ్రీ కొమరం రామయ్య ఈ కింది విధంగా తెలియచేశారు:

"బయ్యారంలో ఇనుపరాతి గనులు విస్తారంగా వ్యాపించివున్నాయి. వీటి నిర్వహణను ప్రభుత్వం చేపడితే కనీసం నాలుగు వేలమంది ప్రజలకు జీవనోపాధి లభిస్తుంది. కేంద్రప్రభుత్వం బయ్యారం ఇనుపరాతి గనులగురించి పరిశీలనలు జరిపి, సత్వరమైన చర్యలను గైకొనవలసినదిగా కోరుతున్నాను.

ఛౌకడిపోలు

ప్రస్తుతం ఈ ప్రాంత గ్రామాలలో బియ్యం కిలో రు 1.50 ల వరకు అమ్ముతున్నారు.

అమ్మ జిల్లా ఇల్లెందు, బూర్గంపాడు తాలూకాలు అత్యధికులు గిరిజనులువున్న ప్రాంతం.

కడచిన మూడు సంవత్సరాలుగా తీవ్రమైన దుర్భిక్షం ఈ ప్రాంతంలో విలయ తాండవం చేస్తున్నది. దానితో ఈ పేద ప్రజలు అనేక ఇక్కట్లకు లోనవుతున్నారు.

ఎత్తుత్వం తక్షణమే ప్రతి గ్రామంలోను చౌక బియ్యం డిపోలను ఏర్పరచవలెనని, కరవు నివారణ పనులను కల్పించవలెనని అభ్యర్థిస్తున్నాను."

అన్నమాచార్య ఆరాధనోత్సవాలు

తాళ్ళపాక గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— కడపజిల్లా తాళ్ళపాక గ్రామంలో మార్చి 15 వ తేదీ నుంచి అన్నమాచార్య ఆరాధనోత్సవాలు జరుగుతున్నాయి.

తాళ్ళపాక అన్నమాచార్య క్షేత్రం అధ్యక్షులు శ్రీ వి. కృష్ణమాచార్యులు అన్నమాచార్య భవనానికి, కడపజిల్లా కలెక్టర్ శ్రీ చంద్రమౌళి అన్నమాచార్య ద్వారానికి శంకుస్థాపన చేశారు. శాసనసభ్యుడు శ్రీ రత్నసభాపతి ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

ఇండో-అమెరికన్ సంబంధాలు మరింతగా దెబ్బతినే ప్రమాదం

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న వాషింగ్టన్ నిర్ణయంపై లోకసభలో శ్రీ స్వర్ణసింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ మార్చి 15—

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేయడం ఇండియా, అమెరికాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి "అవరోధం" కాగలదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న అమెరికా నిర్ణయంపట్ల లోకసభలో అన్ని పక్షాలవారు తీవ్రఆందోళనను వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మరి వల్లున ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ పందర్భంలో కొన్ని ప్రశ్నలకు శ్రీ స్వర్ణసింగ్ సమాధానం చెబుతూ పాకిస్తాన్‌కు అమెరికా ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని ఆయుధాలు సరఫరా చేయడానికి ఇండియా తన పూర్తి వ్యతిరేకతను తెలియజేసినదని చెప్పారు.

ఇండియా బుజ్జగించే విధానాన్ని అవలంబిస్తున్నదన్న వాదనను ఆయన ఖండించారు.

మొత్తం భారతీయుల అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ, అమెరికా చర్యను ఇండియా పట్ల శత్రుపరంగా పరిణమించగలదని హెచ్చరిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటనచేయాలని పలువురు సభ్యులు కోరారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అభిప్రాయానికి అధిక ప్రాముఖ్యం కలదని. ఇవాళ అమెరికా రాయబారి దేవియర్ పాట్రిక్ మొయినిహాన్ తనను కలుసుకున్నప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, దేశ ప్రజల అభిప్రాయాన్ని, తన అభిప్రాయాన్ని ఆయనకు తెలియజేయగలరని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

అమెరికా చర్య ఉపఖండంలో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనడానికి జరుగుతున్న కృషికి అంతరాయమని. దేశ భద్రతకు "పెద్ద సమస్య"గా రూపొందగలదని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

ఇండియా రక్షణ ప్రణాళిక

ఇండియా రక్షణ ప్రణాళిక రూపొందించడంలో పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరాని. పాకిస్తాన్‌కు మూడవ దేశం ద్వారా ఆయుధాలు సరఫరా చేయడానికిగల అవకాశాలను దృష్టిలో వుంచుకొనగలమని ఆయన హామీనిచ్చారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా విషయంలో అమెరికా లోగడచేసిన హామీలను ఎలుపుకొనలేదన్న సభ్యుల అభిప్రాయంతో శ్రీ స్వర్ణసింగ్ ఏకీభవించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై లోగడ విడించిన ఆంక్షలను తొలగిస్తున్నట్టు వాషింగ్టన్‌నుంచి అధికార ప్రకటన వెలువడిందని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు. దీని ఫలితంగా పాకిస్తాన్‌కు ఎంతనే 130 లక్షల డాలర్ల విలువచేసే 300 సాయుధ సిబ్బంది రవాణా వాహనాలు సరఫరా కాగలవని శ్రీ స్వర్ణసింగ్ పేర్కొన్నారు.

అమెరికా నిర్ణయం పట్ల ప్రభుత్వ ఆందోళనను తాను ఈవరకే చెప్పానని. ఆ ప్రతిపాదనలో చిక్కులను అమెరికా జాగ్రత్తగా పరిశీలించగలదని ఆశిస్తున్నానని విదేశాంగ మంత్రి చెప్పారు.

అమెరికా చర్య వల్ల ఇండో అమెరికన్ సంబంధాలు దెబ్బలు తినగలవని ఉపఖండంలో సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనడానికి ఇది అంతరాయమని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి అమెరికా రాయబారికి చెప్పినట్టు ఆయన తెలియజేశారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబారికూడా ఇండియా ఆందోళనను అమెరికా ప్రభుత్వానికి తెలియజేయగలరని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

ఇండియా తీవ్రఆందోళనను అమెరికాకు తెలియజేసినట్టు విదేశాంగమంత్రి చెప్పారు.

ఇంద్రజిత్‌గుప్త ప్రసంగం

సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రసంగిస్తూ ఇండియా ఆందోళనను కొద్ది మాటలలో వ్యక్తం చేయగలమని అన్నారు.

చైనా నుంచి పాకిస్తాన్ మిగ్ విమానాల కొనుగోలు

పాకిస్తాన్ ప్రభుత్వం ఫ్రాన్సునుంచి "మిరాజ్," చైనా నుంచి "మిగ్" విమానాలను కొనుగోలు చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

గుంటూరులో పూర్తి బంద్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 15— గుంటూరు పట్టణ కార్యాచరణ సమితి, కళాశాలల విద్యార్థి కార్యవర్గం విజ్ఞప్తి మేరకు పరించి నేడు పట్టణంలో పూర్తి బంద్ జరిగింది. అన్ని దుకాణాలు మూసివేశారు. బ్యాంకులు ఎలివేయలేదు. సినీప్రదర్శనలు నిలిచిపోయాయి.

ఈ బంద్ ఏమైక్యతావాదులు పోలీసు వారి మద్దతుతో చేసిన అత్యాచారాలకు నిరసనగా జరిపినట్టు పట్టణ కార్యాచరణ సంఘం ప్రతినిధి చెప్పారు.

గుంటూరు ఆసుపత్రిలో తిరిగి డాక్టర్ల హాజరు

ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు దాదాపు అందరు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు హాజరైనట్టు హాస్పిటల్ అధికారులు తెలియచేశారు. రేపటినుంచి వారిద్దరు, ఇతర భాగాలు పనిచేయగలవని వారు చెప్పారు.

'ఆంధ్రుల బాధలకు కేంద్రానిది బాధ్యత'

శ్రీ తిమ్మారెడ్డి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— ఆంధ్ర ప్రాంతంలోని ప్రజల బాధలకు కేంద్రానిదే బాధ్యతయని మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు ఆరోపించారు.

రాష్ట్ర విభజన సమస్యకు పరిష్కారం తక్షణం కనుగొని, సాధారణ పరిస్థితి నెలకొల్పవలసిన భాధ్యత ప్రధానమంత్రిదని ఆయన అన్నారు.

ఇక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, తొలుత ఆంధ్రలో శాంతి భద్రతలు నెలకొనాలని చెప్పి తమ దృష్టినుంచి ప్రధాని తప్పుకోలేరని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

సమస్యపరిష్కారానికి కేంద్రం ఎక్కువ అవకాశం చూపాలంటూ, "ప్రజల ఆకాంక్షలతో మాట్లాడేటప్పుడు ఆంధ్రలో మరణాలు, దైన్యం, అభివృద్ధి కుంటుపడడం కేంద్రం అలక్ష్యం లేదా తప్పు సాదించిన వైఫల్యం కారణం. కేంద్రం తగిన సమయంలో చర్యతీసుకోవాలి" అని ఆయన అన్నారు.

"ప్రభుత్వం, నాయకత్వం ఈసమస్యను ప్రజలపై వదిలింది సుప్రీమ్ కోర్టుకు వెళ్ళడంద్వారా శ్రీ పి. వి. నరసింహారావు మరింత గందరగోళం కలిగించారు. కనీసం కేంద్ర ప్రభుత్వమైన మంచి చెడ్డలను పరిశీలించి తగిన సమయంలో చర్య తీసుకొనివుండవలసింది తెలిసో, తెలియకో ఈ పరిస్థితి ఏర్పడింది. ఉద్యమం ప్రారంభమైంది" అని ఆయన చెప్పారు.

తక్షణం రాష్ట్ర విభజనను తాను కోరుతున్నానని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

నెమ్మదిగా ఆందోళనను ఉపసంహరించుకొనవలసిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి తన అనుచరులకు సలహాయిచ్చినట్టు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించమని కోరగా, దానికి సమాధానం చెప్పవలసిన వ్యక్తి శ్రీ బ్రహ్మానందరెడ్డేనని చెప్పి, సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. "నాకు తెలిసినంతవరకు ఉద్యమంలో చేరవలసిందని ఆయన ఎవరిని కోరలేదు కాని, ఉద్యమం నుంచి ఉపసంహరించుకోమనికాని జరగలేదు" అని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

రాష్ట్ర విభజనకు ఆంధ్ర ప్రజలు సుముఖంగా వున్నారని చెబుతూ, సమైక్యతావాదులు సభలో (ప్రశ్నకంటే, సి.ఆర్.పి. వారు ఎక్కువమంది వుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

కడపజిల్లా కోడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ శేషారెడ్డి ఎస్. జి. ఓ. లకు ఎంతో సహాయం చేశారని, సమ్మె చేస్తున్న ఎస్. జి. ఓ. లకు సహాయం చేయడానికి ఆహార ధాన్యాలు సప్లయి చేయడమే కాక 15 లక్షల రూపాయలు వసూలుచేసినట్టు శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

విజయవాడ, మార్చి 15— ఒటీ వల మృతి చెందిన గాస్పిల్ అసోసియేషన్ ప్రముఖ కార్యకర్త శ్రీ కూచిపూడి కృపారావు స్మారకసభ, ఇక్కడి ఉడ్ పేటలో నిన్న శ్రీ జస్వంతరావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ కృపారావుగారి దీక్షా దక్షతలను వివరించారు. ప్రస్తుతమా సర్వశ్రీ ఆర్. ఎస్. రాయలు, బి. ఇశ్రాయేల్, పద్రిక్, బి. రూతమ్మ, సుగుణమ్మ మాట్లాడారు.

"గాభరా వలదు"

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయంపై ఇండియాకు భుట్టో సలహా

రావల్పిండి, మార్చి 15— ఆయుధాలు తిరిగి పాకిస్తాన్‌కు అమ్మాలని అమెరికాచేసిన నిర్ణయం భారత భద్రతకు ప్రమాదం తెచ్చిపెట్టబోదని, అందువల్ల ఆయుధాల విక్రయంపై ఓషేధాన్ని తొలగించడం గురించి "గాభరా" పడవలదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నేడు అన్నారు.

ఇక్కడికి సమీపాన పోలీసుల సభలో ప్రసంగిస్తూ ఆయన, తనకో సంప్రతింపులకు పాకిస్తాన్ పందర్శించవలసిందిగా తాను పంపిన ఆహ్వానాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అంగీకరించడానికి ఇది సమయమనికూడా అన్నారు.

"మొత్తం ఉపఖండం ప్రయోజనాల దృష్ట్యాఇండియాతిగా వ్యవహరించదనని, ఆయుధాల విక్రయంపై ఇంతవరకువున్న ఓషేధాన్ని తొలగించాలన్న అమెరికా నిర్ణయం ఏ విధంగానూ ఇండియా భద్రతకు ప్రమాద కారణం కాజాలదని ఆయన అన్నారు.

"మా స్వీయ రక్షణకోసం సైనిక పరికరాలు అవసరం. మా కాళ్ళపై మేము నిలబడడానికి అవసరం. అంతేగాని ఆయుధాలు ఇతరులపై దాడికోసమో లేక దురాక్రమణ ప్రయోజనాల కోసం కాదు" అని భుట్టో అన్నారు.

ఇండియా నిర్ణయంలో వున్న పాకిస్తాన్ యుద్ధ ఖైదీల గురించి ప్రస్తావించి ఆయన. "ప్రధాని ఇందిర మా ఆహ్వానం సమ్మతించి, యుద్ధ ఖైదీల సమస్యపై చర్చలకు పాకిస్తాన్ సందర్శించాలి" అన్నారు.

పాకిస్తాన్‌కు అనుకూలమైన నిర్ణయం గురించి ఇండియా "టీ కప్పులో తుపాను" లేవగలదని తనకు తెలుసునని ఆయన అన్నారు. కాని విదేశాలకి వెలువల వీస్తున్న తుపానును చూచే బదులు భారత ప్రభుత్వం టీకప్పులో తుపాను చూస్తూంటుందని అన్నారు.

మేము ఇండియాలో శాంతిగా జీవించాలనుకుంటున్నాం. వివాదాలను గౌరవప్రదంగా పరిష్కరించుకుందాం అని చెబుతున్నాం. సమాన ప్రాతిపదికపై ఇంగితజ్ఞానంతో పరిష్కరించుకుందామని చెబుతున్నాం.

ఇదీ అసలు సమస్య. కాని ఇండియా ఎంతగా ఉద్రేకపడుతోందంటే, అది ఈ ప్రధాన సమస్యను చూడడానికి ఇష్టపడడం లేదు అని భుట్టో అన్నారు.

ఇండియా ఈ వాస్తవాన్ని గుర్తించాలి. అంతేగాని ప్రక్కదారులు పట్టించే పద్ధతులకు దిగరాదని అన్నారు.

ఆయుధాల విక్రయంపై లోగడ పెట్టిన ఆంక్షను అమెరికా తొలగించడం చిన్న నిర్ణయం" అన్నారు. అసలు 1954 నాటి ఒప్పందం ప్రకారమైతే "అమెరికా తన పూర్తి బాధ్యతలను నెరవేర్చినమే లేదు" అన్నారు.

ఇండియాకు పాకిస్తాన్ ఆయుధాలు రూపంలో "సైనిక సహాయం" చేసింది. ఇండియన్ సేనలు తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించినప్పుడు సైన్యం పాకిస్తాన్ ఆయుధాలు వ్యర్థపరిచకోవడమే ఈ సహాయమని ఆయన అన్నారు.

1962 లో సరిహద్దు యుద్ధాల తరువాత చైనీయులు యుద్ధంలో పట్టుబడిన అయిదాలను తిరిగి ఇండియాకు ఇచ్చివేశారని. ఇప్పుడు ఇండియా కూడా అట్టి పద్ధతిలోనే పాకిస్తాన్ వల్ల ఎదురైనందవలసి వుంటుందని భుట్టో అన్నారు.

అయితే అవమానానికి గురైనందున పాకిస్తాన్, ఆ ఆయుధాలను అమోఘించ జాలదని అన్నారు.

విజయవాడలో ప్రభుత్వ డాక్టర్లు పనులకు హాజరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 15—

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన 57 మంది డాక్టర్లు, గుణదల, గవర్నర్ పేట పూర్ణానందంపేట ఇ. ఎస్. ఐ. ఆసుపత్రులకు చెందిన 12 మంది డాక్టర్లు నేడు తిరిగి పనులకు హాజరయ్యారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై డాక్టర్లు గత 85 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. కాని వారు నేడు విస్తృతంగా పనులలో చేరారు.

ప్రభుత్వ డాక్టర్లు నిర్వహిస్తున్న ఉచిత వైద్య కేంద్రాన్ని విస్తరించడానికి యిడం వల్ల రోగులు నేడు తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు వచ్చారు.

ఎక్సయిజ్ ఆఫీసులో రికార్డులు దగ్ధం

విజయవాడ, మార్చి 15— నిన్న రాత్రి సెంట్రల్ ఎక్సైజు కార్యాలయంలోని రెండు రికార్డు రాక్‌లకు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమయినవి. ఈ రికార్డులు ఏరియా ఇన్‌చార్జ్ వాటర్పుకు సంబంధించినవని అంటున్నారు.

ఆఫీసులో రికార్డులు తగులబడుతున్నట్టు నైట్ వాచర్ గమనించి ఫైర్ సేవకులకు తెలియచేయగా అగ్నిమాపక యంత్రాలు వచ్చి మంటలను ఆరుపులోకి తెచ్చాయి.

విషం తాగిన యువకుడు

సత్యనారాయణపురం రైల్వే కాలనీలో కాపురం వుంటున్న 18 సంవత్సరాల వయస్సుగల శ్రీ పైడిపల్లి కోటేశ్వరరావు అప్పుల్లో స్థితిలో వున్నాడని నేటి ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

ఆరోగ్య ఎండిన్ తాగివుండవచ్చునని అందువల్ల పరిస్థితి ప్రమాదంగా వున్నదని డాక్టర్లు అన్నారు.

కంకిపాడువద్ద లారీ ప్రమాదం

నేటి తెల్లవారుఝామున గోపాలపట్నం జరిగిన లారీ ప్రమాదంలో మూడు దున్నపోతులు ఒకగిత్తదూడ చనిపోయాయి. వాటిని తోలుకువస్తున్న ఇద్దరికి బలమైన గాయాలు తగలగా వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

బెజవాడనుంచి బందరు వైపుకు లారీ వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

డ్రైవర్ కంకిపాడు పోలీసుస్టేషన్‌కు వెళ్ళగా కస్టడీకి తీసుకున్నారు.

సమైక్యవాదుల ఊరేగింపు

నేటి ఉదయం 10 గంటలకు సమైక్యవాదులు అందరికీ పేటలో సి సి ఐ. ఆఫీసు నుంచి ఊరేగింపు ప్రారంభించారు.

ఊరేగింపు వాళ్ళు ఆఫీసు నుంచి విజయ టాకీస్ సెంటరు (బ్రహ్మానంద రెడ్డి విగ్రహం) దగ్గర ఆందోళన కార్యక్రమం చేపట్టారు.

లెనిన్ విగ్రహం వద్ద బహిరంగసభ జరిపారు. ఊరేగింపులో సుమారు 300 మంది వాలాంటీర్లు తెలిసింది.

ఆంధ్రను మూడు భాగాలుగా విభజించవద్దని, సమైక్యతను కాపాడాలని, కిలోబియ్యం రూపాయకు అమ్మించాలని ఊరేగింపులో వాలాంటీర్లు నినాదాలు చేశారు.

ఈ ఊరేగింపు 10 గంటల నుంచి 11 గంటల వరకు జరిగింది.

విజయవాడలో పాల సప్లయి

నేటినుంచి తిరిగి ప్రారంభం

విజయవాడ, మార్చి 15— విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ నేడొక ప్రకటనచేస్తూ రేపటినుంచి అన్ని కేంద్రాలలో ఉదయం, సాయంత్రం కూడా మామూలు వేళల ప్రకారం పట్టణంలో పాల సప్లయిని తిరిగి ప్రారంభించనున్నట్టు తెలియజేశారు.

ఈసారి సప్లయిచేసే పాలలో వాల్గున్నర శాతం క్రొవ్వు పదార్థం వుండగలదని, వాటిని లిటర్ 1.30 పైసల చొప్పున లేదా సీసా 65 పైసల చొప్పున విక్రయించగలమని అయన ప్రకటించారు.

మిగిలిన పట్టణాలలో కూడా త్వరలోనే పాల సప్లయిని పునరుద్ధరించగలమని అయన చెప్పారు.

ప్రాజెక్టు అధికారుల ఆధీనంలో లేని పరిస్థితులలో కడచిన రెండు మాసాలుగా పాల సరఫరాను నిలుపుదల చేసిన కారణంగా వినియోగదారులకు ఇబ్బందులు కలిగినందుకు తాము చాల విచారపడుతున్నామని అయన తెలిపారు.

మిల్క్ ప్రాజెక్టు ఉద్యోగులు తిరిగి పనులలో చేరడంతో పాల సప్లయిని తాము తిరిగి ప్రారంభించగల్గుతున్నామని అయన పేర్కొన్నారు.

ఇకనుంచి పాల అమ్మకాన్ని సక్రమంగా నిర్వహించడంలో ప్రాజెక్టు అధికారులతో పూర్తిగా సహకరించవలసిందిగా అయన ప్రజలను కోరారు.

రాష్ట్ర విభజనోద్యమం బలపరచాలని ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి

శ్రీ మధుచందావతే విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 15 — రాష్ట్ర విభజన ఉద్యమంలో చేరవలసిందిగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను ప్రజలు వత్తిడి చేయాలని వార్ధా డిప్యూటీ సభ్యుడు శ్రీ మధు చందావతే కోరారు.

కరీంనగర్‌లో స్థానిక ప్రజాసమితి ఆధ్వర్యాన మొన్న ఏర్పాటైన బహిరంగసభలో శ్రీ చందావతే ప్రసంగిస్తూ ఉభయ ప్రాంతాల ప్రజలకు ఈ విజ్ఞప్తి చేశారు.

సభకు ప్రజాసమితి జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ డి. ఆంజనేయులు అధ్యక్షత వహించారు.

శ్రీ సభలో మధుచందావతే ఇంకా మాట్లాడుతూ రాష్ట్ర విభజనపై నిర్ణయం తీసుకొనడంలో కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయడం జరిగితే శ్రీమతి ఇందిరా గాంధి, ఆమె ప్రాతినిధ్యం వహించే కాంగ్రెస్ సంస్థల ఎదుట పూర్తిగా పోగొట్టుకోవలసి వస్తుందని హెచ్చరించారు. సభలో తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి తదితర సమితి నాయకులు కూడా మాట్లాడారు.

హైదరాబాద్‌లో గజదొంగ అరెస్టు

హైదరాబాద్, మార్చి 15— ఎలుగు రాష్ట్రాలలో దొంగతనాలు జరిపి పట్టుబడుతూ తప్పించుకుంటున్న వసంతకుమార్ అను విద్యావంతుడైన యువకుని నగర పోలీసు సిబ్బంది వారు పట్టుకోగలిగారు.

మద్రాసు, అహమ్మదాబాద్, గుజరాత్, హైదరాబాద్ పట్నాలలో బంగారు ఆభరణాలు, విలువైన చీరలు, ట్రాన్సిస్టర్లు, చేతి గడియారాలు మొత్తం 12 వేల రూపాయల విలువ గల వస్తువులను పోలీసులు అతనినుంచి స్వాధీనం చేసికున్నారు.

ఎడు భాషలు అనర్గళంగా మాట్లాడగల ఈ యువకునికి నాలుగు మారుపేర్లుకూడా వున్నాయి. పి. యు. సి వరకు మద్రాసులో చదువుకొన్నాడు.

నగరంలో కొన్ని విలువైన చీరలు అమ్మజూస్తుండగా, ఇన్‌స్పెక్టరు శ్రీ పి. రాములు అతి చాకచక్యంతో అతనిని పట్టుకున్నాడు.

బెంగుళూరులో మూడువేల రూపాయల విలువగల వస్తువుల దొంగతనంతో సంబంధం వున్నదని తలచి, అక్కడి పోలీసులు వచ్చి నిందితుడు వసంతకుమార్‌ను బెంగుళూరు తీసుకుపోయారు.

రైసు మిల్లులకు సీళ్ళు

కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజం కావని ప్రభుత్వ ప్రకటనలో వెల్లడి

హైదరాబాద్, మార్చి 15— రైస్ మిల్లులన్నిటికీ ప్రభుత్వం సీళ్ళు వేస్తుందని స్వాధీనం చేసుకొన్నట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకావని ప్రభుత్వ ప్రకటన ఒకదానిలో పేర్కొనడం జరిగింది.

రైస్ మిల్లులకు సీళ్ళువేయవలసిందన్న ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేయలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్.జి.ఓ లలో చీలికలు

శ్రీరాములు ఢిల్లీ యాత్రను ప్రశ్నిస్తూ కొందరు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— ఆంధ్ర ఎస్. జి. ఓ వాయకులు శ్రీ ఎ. శ్రీరాములు శ్రీ బి. బి. రామకృష్ణారావు ఢిల్లీ ప్రయాణాన్ని సంయుక్త కార్యాచరణ మండలి కొందరు సభ్యులు ప్రశ్నించారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగుల ప్రతినిధిగా చెప్పుకుంటున్న శ్రీ శ్రీరాములు స్వార్థప్రయోజనాలకోసం పని చేస్తున్నట్టు వారు తీవ్రంగా విమర్శించారు.

సంప్రదింపుల కమిటి సభ్యులైన శ్రీ ఎస్.ఎ. కామేశ్వరరావు, విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి, శ్రీ జి. సుబ్బారెడ్డి, కన్వీనర్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, సంయుక్త కార్యాచరణ మండలి తరపున ఢిల్లీకు వెళ్ళేందుకు శ్రీ శ్రీరాములుకు పనిలేదని పేర్కొన్నారు.

సంప్రతింపుల సంఘానికి కేంద్ర నాయకులనుంచి ఎట్టి ఆహ్వానం అందలేదని, కనుక వారి ఢిల్లీ యాత్ర సంయుక్త కార్యాచరణ మండలి నిర్ణయానికి వ్యతిరేకమని వారు అన్నారు.

సమ్మె కొనసాగిందాలని, శత దినోత్సవం పాటించాలన్న నిర్ణయాన్ని వారు పునరుద్ఘాటించారు.

ఇది ఇలా వుండగా నగరంలోని ఆంధ్ర ఉద్యోగుల సంఘాల సంయుక్తమండలి ఒక ప్రకటన చేస్తూ, రేపు ప్రకాశం విగ్రహం వద్దనుంచి ఊరేగింపు ప్రారంభించడం, ఎస్. జి. ఓ హాలులో బహిరంగ సభ జరపడంద్వారా సమ్మె శతదినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపింది.

ఆంధ్ర ఉద్యోగుల సమ్మె "శత దినోత్సవం"

తెలంగాణా ఎన్. జి. ఓల సంఘం సంఘీభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 — ఆంధ్ర ప్రాంతపు ఉద్యోగుల సమ్మె "శత దినోత్సవం" పురస్కరించుకు వారు ఎర్పాటు చేసే కార్యక్రమాలలో పాల్గొనవలసింగా సచివాలయం, జంట నగరాలలోని తెలంగాణా ఉద్యోగులకు విజ్ఞప్తిచేస్తూ, తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం సచివాలయ శాఖ అధ్యక్షులు శ్రీ మజీద్ పిట్టికి నేడొక ప్రకటన చేశారు.

ఆంధ్రప్రాంతం ఉద్యోగుల లక్ష్య సాధనకు పూర్తి మద్దతు వుంటుందని అయన తెలిపారు.

"ఉద్యమంలో స్త్రీలు విరివిగా పాల్గొనాలి"

గూడూరు సభలో శ్రీమతి రేబాల దమయంతీదేవి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, మార్చి 15— నెల్లూరు జిల్లాలో ప్రముఖ ఆంధ్రఉద్యమనాయకురాలు శ్రీమతి రేబాల దమయంతిదేవి గూడూరు ధర్మరాజస్వామి మైదానంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ తుపాను కు ముందున్న ప్రకాశంలే నేడు ఆంధ్రలో వున్న స్థితి అని, ప్రత్యేక రాష్ట్రోద్యమం నీరు కారిపోలేదని. వెంటనే ప్రధాని ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించకపోతే మహా విప్లవం సంభవిస్తుందని అన్నారు.

ఆంధ్రులు అంధిభాటులుకారని, వారు కార్యసాధకులని నిరూపించుకొవలెనని. స్త్రీలు ఉద్యమంలో ఇంకా విరివిగా పాల్గొనవలెనని, ఉద్యమం సఫలితే ధాని తరాలవారు క్షమించరని అమె అభిప్రాయించారు.

గూడూరు ప్రజాఎరివత్తు అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిల్ మాజీ వైస్-చైర్మన్ శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

నెల్లూరు ఎస్. జి. ఓ. ల సంఘం అధ్యక్షులు శ్రీ పి. జితేంద్రనాథ్‌బాబు ఉపన్యసిస్తూ, ఆంధ్రుల ధ్యేయం నెరవేరేవరకు సమ్మెను పొడిగించవలెనని తాము తీర్మానించుకొన్నామన్నారు.

శ్రీయుతులు ఆర్. వి. రాఘవులు, ఎస్ మహాదేవయ్య, పి. కాలేషా, పి. నాగభూషణరావు, పి. వేణుగోపాలరావు, ఎం.ఎ. ఖాదర్, మూలం రమణయ్య కె.ఎల్.నరసింహారావు, కూడా సభలో ఉపన్యసించారు.

శ్రీ ఎ.ఎస్. కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

జె ఆంధ్ర ఉత్సవం

గూడూరు, మార్చి 15— మొన్న గూడూరు ఎస్. జి. ఓ. లు, టీచర్లు, ఆంధ్ర ప్రజా ఎరివత్తు, యువజన ఎరివత్తు, విద్యార్థి కార్యాచరణ సమితి ఆధ్వర్యాన జరిగిన ఆంధ్ర నాయకుల వేదారాణలతో వ్యాండు మంగళవాయిద్యాలతో, స్త్రీలతో అశేష ప్రజా సమూహంతో కూడిన జె ఆంధ్ర ఉత్సవాన్ని పట్టణ ముఖ్య వీధులలో జరిపారు.

పాక్ యుద్ధ ఖైదీల విడుదల సమస్య

ఒత్తిడికి లోబడి నిర్ణయం జరుగబోదని లోకసభలో మంత్రి శ్రీ వి.సి. శుక్లా హామీ

న్యూఢిల్లీ, మార్చి 15— యుద్ధఖైదీలను వత్తిడికి గురి విడుదలచేసే ప్రశ్న ఉత్పన్నం కాబోదని. పిడేశాల వత్తిడివల్ల నిర్ణయం గైకొనలేదని జనవరి వరకు యుద్ధ ఖైదీలపై 13 కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్టు రక్షణ ఉత్పత్తుల శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా ప్రకటించారు.

శ్రీ స్వర్ణసింగ్ వివరణ

కొన్ని తరగతులకు చెందిన ఖైదీలను పరస్పరం మార్చుకొనడానికి భారత - పాకిస్తాన్ దేశాలు విముఖను ఇచ్చివుచ్చుకొనడట్టు విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ తెలియచేశారు.

పెక్కు ప్రశ్నలకు అయన సమాధానం చెబుతూ బంగ్లాదేశ్‌కు స్వదేశమైన పాకిస్తాన్‌లో చిక్కుకొనిపోయిన పౌరులు, సైనికుల సమస్యకు ఏ అంతర్జాతీయ వేదికకు తీసుకొని పోదలచలేదని స్పష్టం చేశారు.

ముఖాముఖి చర్చల వల్ల ఈ

"బంగారు బాబు"లో జగ్గయ్య, వాణిశ్రీ

తాత-మనవడు

తను డబ్బు అడిగితే తండ్రి విసుక్కున్నాడని బాధపడుతూ, కూర్చున్న ఆనంద్ దగ్గరకి వచ్చింది-సుగుణ. "ఏం దావా! ఎందుకలా వున్నావు" అంది.

"విన్నావుగా భాగవతం?" అన్నాడు ఆనంద్ విసుగా.

"మామయ్యకు మామూలేగా?" అంది సుగుణ ఓదార్పులవి.

"అంత బాధ పడేవాడు నన్ను కదిపి చంపటం ఎందుకు?"

"నువ్వడిగేది కాదనుకోవటమైతే బాధపడేవాడు-" "అంటే కావిపీ పనికి, మాలినపీ అడిగానా?" అన్నాడు చిరాకుతో.

"అవన్నీ పనికివచ్చేవి- నలుగురోనూ కలిసి తిరిగేస్తుడు కదా అవన్నీ కావల్సిందే- కానీ ఏంచేస్తాం- మన పరిస్థితి అలాంటిది" అంది సుగుణ.

"నా అర్మకాలి ఈ దరిద్రపు కొంపలో పుట్టాను" అన్నాడు ఆనంద్. ఆనంద్ బాధ పడటం చూసి సహింపలేక.

"కాబట్టి బాధంటే ఏమిటో తెలుసుకో గలుగుతున్నావు. చిన్న విషయాన్ని పెద్ద విషయం చేసుకొని బాధపడకు. నీ క్యాబాలంటే ఇవిగో నా గాజులున్నాయి. తీసుకెళ్ళి అమ్మెయ్యి..." అంది.

"సుగుణా!" అన్నాడు ఆశ్చర్యంగా.

"నువ్వు బాగుంటేనేదాబాబా నేనుబంగా వుండేది? నువ్వు నలుగురిలో హీనంగా వుంటే నాకు మాత్రం మంచిదా? తీసుకో బావా" అంది గాజులు యిస్తూ.

"ఈ సంగతి అమ్మకి తెలిస్తే..." అన్నాడు ఆనంద్.

"నే తెలియనిస్తేగా? ఇన్నాళ్ళు పెట్టెలోనే వున్నాయి. నువ్వు వద్దనవని నేను వాడుతున్నాను...తిరిగి పెట్టెలోనే వుంచానను కుంటుందో అంటూ ఆ గాజులు అందించింది సుగుణ.

అన్నదే జరిగిపోయింది అసలు వ్యవహారం. చెయ్యి చెయ్యి తగులగానే ప్రకృతి స్వభావసిద్ధమైన పులకింత కలిగింది. క్షణంలో విద్యుత్ ప్రసరించింది. ఉద్రేకాలు ఉప్పెనలా పొంగాయి.

ఈ సన్నివేశం ప్రముఖ రచయిత శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ తరపున నిర్మాత రాఘవ సమర్పిస్తున్న "తాత-మనవడు" చిత్రంలోనిది.

ఈ చిత్రంలో రంగారావు, సత్యనారాయణ, గుమ్మడి, రాజబాబు, అల్లు రామలింగయ్య, అంజలీదేవి, విజయనిర్మల, రాజసులోచన, రేణుక, తదితరులు ముఖ్య పాత్రలను నిర్వహిస్తున్నారు.

కెమెరా: కన్నప్ప. అసోసియేట్ డైరెక్టర్: రమణ, కొమ్మినేని కృష్ణమూర్తి, స్క్రిప్ట్: దర్శకత్వం: దాసరి నారాయణరావు. నిర్మాత: రాఘవ.

సంపిదారులు: ఆంధ్ర: కారకరామానాయుడు: శ్రీ కారకరామా, పీడెడ్: నవభారత్.

స్త్రీ

లక్ష్మీపతికూతురు నిర్మల మనసున్న మంచి మనిషి. ఆ ఇంటిమనిషి మనసుగోలంద్రాన్ని ప్రేమించడం అరంభించింది. అదే ఆమె చేసిన నేరం. అంతస్థులు అడ్డుగోడలనే లక్ష్మీపతి ఆమెను తిరస్కరించాడు. అయినా నిర్మల తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు. అంతవరకు పూలబాటన నడవని తన జీవితనౌకకు చంద్రాన్ని చుక్కాని చేసుకొని నడిపించుకోవాలని పరాపరి చంద్రం ఇంటికి వచ్చింది.

"నిర్మలా" అన్నాడు ఆకస్మాత్తుగా వచ్చిన ఆమెను చూసి ఆశ్చర్యపోయి.

"ఇలా వచ్చానని ఆశ్చర్యంగా వుందా చంద్రం! నువ్వు కావాలని ఎప్పుడో నిర్ణయించుకున్నాను. ఇక్కడికి రావాలని ఎప్పుడో నిర్ణయించుకున్నాను" అంది తన నిర్ణయానికి తిరుగులేదన్నట్టు నిర్మల.

"అంటే"

"మంచి, మమత లేనిచోటు విడిచిపెట్టి మనసున్న చోటికి వచ్చాను" అంది.

"నిర్మలా! కష్టాన్ని కోరి వరించడం మంచిదికాదు. ఇంత కాలం పట్టువడుపులు, ఏమీడు వున్నచోట పెరిగావు"

"పొరపాటుతున్నావు చంద్రం. అక్కడ ఐశ్వర్యం తప్ప ఆనందం లేదు. చంద్రం! సూటిగా ఒకటి అడుగుతాను- నేను నీకు జడువు అవుతానను కొంటున్నావా?

"అదిరాదు. నీతో జీవితం నాకు వెన్నెల వెలుగుల్ని ఇస్తుంది. కాని, నా జీవితం నీకటి అవుతుంది. నా కోసం, నా సుఖం కోసం, పూలబాటలో నడిచే నిన్ను ముళ్ళ బాటలో కి రమ్మని ఎలా పిలవను? అన్నాడు బాధగా చంద్రం.

"చంద్రం! చుట్టూ ముళ్ళు ఉన్నాయికదా అని గులాబి వికసించడం మానుతుందా? నువ్వు ఎక్కడ వుంటే నేను అక్కడే వుంటాను. ముళ్ళయితే ముళ్ళు.....పూలయితే పూలు" ఖచ్చితంగా చెప్పింది నిర్మల. ఏం సమాధానం ఇవ్వాలో తెలియక మౌనముగా వుండిపోయాడు చంద్రం.

ఈ సన్నివేశం పూర్ణమూవీస్ పతాకంక్రింద శ్రీ పూర్ణచంద్రరావు, చంద్రశేఖర్‌లు నిర్మిస్తున్న "స్త్రీ" చిత్రంలోనిది. దర్శకులు శ్రీ వ్రత్యగాత్మ దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో కృష్ణంరాజు, చంద్రమోహన్,

చిత్రజ్యోతి

ధూళిపాళ, రమణారెడ్డి, కొమ్మినేని శేషగిరిరావు, మాడా వెంకటేశ్వరరావు, చంద్రకళ, బేబి గౌరి, కాయికుమారి, విజయభాను మొదలగువారు నటిస్తున్నారు.

నూతన నటుడు సత్యనారాయణ కూడా నటిస్తున్నాడు. మాటలు: రావకొండ విశ్వనాథశాస్త్రి. సంగీతం: కె. వి. మహదేవన్, కెమెరా: శేఖర్‌సింగ్. సత్యనారాయణరాజు, ఎ. డిమిట్రావ్. సహ నిర్మాతలు: పి. ఆర్. కృష్ణ. డి. కృష్ణారావు.

కథ-దర్శకత్వం: కె. వ్రత్యగాత్మ. నిర్మాతలు: ఎ. పూర్ణచంద్రరావు. ఎం. సి. శేఖర్. విడుదల: శ్రీ ఫిలింస్.

ఈ చిత్రం ఏప్రిల్ 4వ తేదీన విడుదల కానున్నది.

"జీవితం"లో జయంతి

పరిచయ్

జితేంద్ర, జయబాదురి, ప్రాణ్, వీణ, ఎ. కె. టాంగిల్ మున్నగువారితో తిరుపతి పిక్చర్స్‌వారు ఈస్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీచిత్రం 'పరిచయ్' ఈ నెల 16న విజయవాడ శ్రీ కనకదుర్గ (ఎ. సి.) లోను, ఇతర ఆంధ్ర కేంద్రాలలోను శ్రీ బాలాజీ పిక్చర్స్‌ద్వారా విడుదలఅయింది. ఈచిత్రానికి రచన, దర్శకత్వం గుల్జార్, సంగీతం: ఆర్. డి. బర్మన్.

"దేశోద్ధారకులు"లో రామారావు, వాణిశ్రీ

సమీక్ష: పర్‌ఛాయియా

జస్టిస్ భట్నగర్ కొడుకు దిలీప్, టింబర్ ఎస్టేట్ భాస్యామి త్రిదీప్ నారాయణ్ కుమార్తె సుధ కాలేజీలో చదువుకుంటూ ఇద్దరు ప్రేమించుకుంటారు. దిలీప్‌కు జస్టిస్ భట్నగర్ తన మరణశయ్యపై నుంచి కబురుచేసి "నువ్వు నా కొడుకువి కావు. నిన్ను నేను పెంచుకున్నాను. మీ అమ్మ రాజుని హత్యచేసి జైలుకు వెళ్ళింది. నీ తండ్రి క్యాంబాల్ మీ అమ్మకు అన్యాయం చేశాడు. నీ తల్లినాదరించు" అని చెప్పి కన్ను మూస్తాడు.

దిలీప్ జైల్లోవున్న తన తల్లిని కలుసుకొని క్యాంబాల్ మీద పగతీర్చుకుంటానని చెబుతాడు. రైలులో ఒక వ్యక్తిని దొంగలబారి నుంచి కాపాడి, అతని టింబర్ డిపోలో సూపర్‌వైజర్‌గా పనికి కుదురుతాడు. తను కాపాడిన వ్యక్తే క్యాంబాల్ అని తెలుసుకుంటాడు. క్యాంబాల్ కొడుకు మోహన్ టింబర్ ఎస్టేట్‌లోని పనివాళ్ళపై తన జులుం ప్రదర్శిస్తూ, అమాయకులైన అడవాళ్ళ శీలాలతో ఆటలాడుతుంటాడు. మోహన్ చేసే అఘాయిత్యాలను దిలీప్ తీవ్రంగా విరసిస్తాడు. కాని, ఉన్నట్టుండి మోహన్ తల్లి హత్యచేయబడింది. కొన్నాళ్ళకు మోహన్ కూడా హత్యచేయబడ్డాడు. అందరితోపాటు దిలీప్‌ని గాఢంగా ప్రేమించిన సుధ కూడా దిలీప్‌ని అనుమానించింది. దిలీప్ క్యాంబాల్‌ని హత్య చేయడానికి పూనుకుంటాడు.

దిలీప్ క్యాంబాల్‌ని హత్యచేసి తన ప్రతీకారం నెరవేర్చుకున్నాడా? మోహన్ తల్లిని, మోహన్‌ని హత్య చేసిందెవరు? సుధ దిలీప్ ఒకటయ్యారా? అన్న ప్రశ్నలకు జవాబులు చెబితే పస్పెన్స్ పోతుంది. అందుకనే సూర్జహాన్ పిలింస్ వారు ఫ్యూజికలర్‌లో నిర్మించిన పస్పెన్స్ హిందీ చిత్రం "పర్‌ఛాయియా" చిత్రం చూసి తెలుసుకోవాలి.

పస్పెన్స్, క్రైమ్, మిస్టరీలతో నిండిన ఈ చిత్రంలో దిలీప్‌గా వినోద్ ఖన్నా, సుధగా రేష్మా, పీతగా ఇందాజీ ముఖర్జీ, ఇంకా ఇఫికర్, బిందూ, మీనాటి, సప్రూ మున్నగువారు నటించారు.

ఇటు హీరోగాను, అటు విలన్‌గాను నటిస్తూ పరిశ్రమలో కొత్తదనాన్ని సృష్టిస్తున్న వినోద్‌ఖన్నా ఇందులో హీరోభూమికలో కనిపించి చిత్రం విజయపథం కావడానికి తోడ్పడ్డాడు. సుధ భూమికలో పరిచయమయిన రేష్మా అన్న కొత్త తార తన నటనలో మరికొంత జాగ్రత్త వహిస్తే ముందు ముందు మంచి భవిష్యత్తు వుంటుంది. వాంప్ భూమికలలో సుందరిచుతురాలైన బిందూ ఇందులో అమాయకురాలైన రంగి పాత్రలో చక్కని నటన చూపింది.

మజ్రూహ్ వ్రాసిన పాటలకు ఆర్. డి. బర్మన్ చక్కని సంగీతం సమకూర్చాడు. రంజన్‌టోస్ కథ, ఎస్. కె. చాంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆంధ్రలో నవరంగ్ మూవీస్‌వారి ద్వారా విడుదల చేయబడింది. సస్పెన్స్ చిత్రాభిమానులకు ఈ చిత్రం మంచి కాలక్షేపం.

—ఎం. వి. శృద్ధబాబు.

"పర్‌ఛాయియా"లో బిందు

'కాంగ్రెసుపార్టీ నిర్ణయానికి కట్టుబడివుంటాము'

కర్నూలు జిల్లా పరిషత్తు చైర్మన్ ప్రకటన

జిల్లాలో చక్కెర, కిరోసిన్, సిమెంట్ కొరత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, మార్చి 15— తాము కాంగ్రెసుపార్టీ, దాని నాయకుల నిర్ణయాలకు కట్టుబడి వుండగలమని కర్నూలుజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి పత్రికల వాటికి తెలియజేశారు.

కాంగ్రెసు పార్టీకి తాను ఈవరకే రాజీనామా పంపానని, జిల్లా పరిషత్తు చైర్మన్‌ల, సమితి అధ్యక్షుల, లెజిస్లేటర్ల రాజీనామాల విషయమై తిరుపతిలో జరుగనున్న ఆంధ్ర కాంగ్రెసు కార్యావరణ సమితి తగు నిర్ణయం గైకొనగలదని ఆయన చెప్పారు. ఈ రాజీనామాల విషయంలో ఇతర పార్టీలవారు కాంగ్రెసువాదులను కోరవలదని ఆయన విజ్ఞప్తిచేశారు.

కర్నూలులో హర్తాళ్

ఎన్. జి. ఓ. లను, జనసంఘ నాయకులను అరెస్టు చేసినందుకు పట్టణ కార్యావరణ సంఘం విజ్ఞప్తిని పురస్కరించుకొని మొన్న పట్టణంలో హర్తాళ్ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత కాఫీ హోటల్స్, రెస్టారెంట్లు మూసివేశారు.

డ్యూటీలకు స్టాఫ్‌నర్సుల హాజరు

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో 80 మంది స్టాఫ్‌నర్సులు పనులలో చేరినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎస్. రావు మొన్న చెప్పారు. జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పనులలో చేరారు.

కోయిలకుంట్ల, బనగానపల్లి, హైస్కూల్స్ పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్స్, మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్స్ మినహా జిల్లాలో విద్యాసంస్థలన్నీ మామూలుగా పనిచేస్తున్నట్టు కలెక్టర్ చెప్పారు.

రవాణా సౌకర్యాలు తగినంతగా లేనందువల్ల కిరోసిన్ లభించడంలేదని ఆయన చెప్పారు. ప్రస్తుత సంక్షోభాన్ని ఎదుర్కొనే నిమిత్తం ఈ నెలలో 151 బస్తాల పంచదార పిడుదల చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

కర్నూలు పట్టణంలోని మునిసిపల్ ఎలిమెంటరీ, నెహ్రూమెమోరియల్ హైస్కూల్ మినహా జిల్లాలో అన్ని విద్యా సంస్థలు మామూలుగా పనిచేస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. నాగభూషణరావు వెల్లడించారు. వివిధ కాలేజీలు, హైస్కూళ్ళు అధ్యాపకులు హాజరవుతున్నారని. విద్యార్థులు మాత్రం ఎక్కువ హాజరుకావడం లేదని ఆయన వివరించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. నాగభూషణరావు విన్న ఇక్కడ చెప్పారు.

ఎమ్మిగనూర్‌లోని జూనియర్ కాలేజీలకు, దాలికల సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీలకు విద్యార్థులు బాగానే హాజరవుతున్నారని ఆయన చెప్పారు.

జిల్లాలో మిగతా జూనియర్ కాలేజీలకు అధ్యాపకులు హాజరౌతున్నా, విద్యార్థులు హాజరుకావడంలేదని ఆయన చెప్పాడు. దాలికల హైస్కూల్స్‌కు విద్యార్థినుల హాజరు సంతృప్తికరంగా వున్నప్పటికి, మిగతా హైస్కూల్స్‌కు విద్యార్థులు సరిగా హాజరు కావడంలేదని ఆయన వివరించారు.

ఐ. ఎన్. టి. యు. సి. కన్వీనర్ ప్రకటన

ఐ. ఎన్. టి. యు. సి. ఆంధ్రప్రాంతం కన్వీనర్ శ్రీ పి. ఎస్. కృష్ణమూర్తి విన్న ఒక ప్రకటనచేస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం విషయమై ప్రధానిలో చర్యలు జరుగుతున్న దృష్ట్యా 15 వ తేదీ నుంచి జరగవలసిన సమ్మెను వాయిదా వేసుకొన్నట్టు చెప్పారు.

ఎన్.జి.ఓ. లపై లాఠీఛార్జీ: శ్రీ డి. మునిస్వామి నిరసన

ఆంధ్ర కాంగ్రెసు కార్యావరణ సమితి కార్యదర్శి శ్రీ డి. మునిస్వామి మొన్న ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రి ముందు శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న ఎన్.జి.ఓ.లపై లాఠీ చార్జీ జరపడంపట్ల విచారం వ్యక్తంచేశారు.

ప్రజలముందుకు వచ్చి తమ అభిప్రాయాలను వివరించడంవలనేనని శ్రీయుతులు పిన్నల రంగారెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య, పవర్తి వెంకట సుబ్బయ్య గార్లను పనులు చేశారు. సిటి గెస్ట్‌హౌస్‌లో అధికారులను కలుసుకొని దుర్భికి పరిస్థితి గురించి పత్రికా ప్రకటనలు చేయడంవల్ల ప్రయోజనం లేదని శ్రీ మునిస్వామి అన్నారు.

వారి లక్ష్యం కరవు పరిస్థితిని గురించి చర్చించడంకాదని. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని వెన్నుపోటు పొడవడమేనని మాజీ మంత్రి విమర్శించారు.

ఈ సభకు ఉద్యోగుల సంయుక్త కార్యావరణ సమితి కన్వీనర్ శ్రీ కాశీవిశ్వనాథం అధ్యక్షత వహించగా, నందికొట్కూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఐ. తిమ్మారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

చక్కెర, సిమెంటు, కిరోసిన్ కొరత

పట్టణంలో ఈ నెల చక్కెర కోటా ఇంకా రాలేదు. ఎందదారను ప్రజలు బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయవలసి వస్తున్నది. బహిరంగ మార్కెట్‌లో పందదార ధర కిలో 3.50 నుంచి 4.50 వరకు వుంది. సిమెంటు కొరత కూడా వుంది.

బస్తా 11.80 రూపాయలకు అమ్మవలసిన సిమెంటు ఇప్పుడు 18 రూపాయలు అమ్ముతున్నది. కిరోసిన్ కూడా లభించడంలేదు. చిన్న దుకాణాలలో లీటర్ కిరోసిన్ 1.50 రూపాయలకు విక్రయిస్తున్నారు.

సమ్మె విరమణకు ఉపాధ్యాయుల నిర్ణయం

నేటి నుంచి సమ్మె విరమించడానికి కర్నూలు పట్టణ ఉపాధ్యాయ పరిషత్తు నిర్ణయించింది.

మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులో పని చేస్తున్న 380 మంది ఉపాధ్యాయులు పనులలో చేరతారు.

హౌస్ సర్జన్ల నిర్ణయం

దాదాపు 150 మంది హౌస్ సర్జన్లు నేటి నుంచి పనులలో చేరాలని నిర్ణయించి కొన్నట్టు కలెక్టర్ పి. ఎ. శ్రీపాండురంగం విన్న తెలియజేశారు.

రాష్ట్రపతికి, ప్రధానికి కాలేజి విద్యార్థి లేఖ

ఎన్. జి. ఓ.లపైన, ప్రజలపైన పోలీసులు జరిపిన అత్యాచారాలను వివరిస్తూ ఉస్మానియా కాలేజి విద్యార్థి శ్రీ ఎన్. పద్మనాభధారి రక్తాక్షరాలతో లేఖలను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలకు పంపారు.

కర్నూలు పట్టణంలో 144వ సెక్షన్ పొడిగింపు

కర్నూలు మున్సిపల్ పరిహద్దులలో 144వ సెక్షన్ ఉత్తర్వులను 26వ తారీఖు వరకు పొడిగించారు.

విద్యాశాఖాధికారి ప్రకటన

ఎమ్మిగనూర్‌లో మొన్న స్కూల్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది ఎన్. జి. ఓలు పనులలో చేరినట్టు

నెల్లూరు వార్డులలో శ్రీ ఆనం వెంకటరెడ్డిచే సమావేశాలు

విద్యార్థులకు, ఎన్.జి.ఓ.లకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 15— మాజీ హోం మంత్రి, నెల్లూరు మునిసిపాలిటీ మాజీ చైర్మన్, స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి నెలూరు పట్టణంలో వివిధ వార్డులలో గ్రూపు సమావేశాలు జరిపారు.

సంతపేట, స్టోన్‌హౌస్‌పేట, మాధవ పాటివారివీధి, మండిపాలవీధి, తదితర వార్డులలో స్థానిక ప్రజల ఆహ్వానంపై శ్రీ వెంకటరెడ్డి సమావేశాలు జరిపారు.

ఈ సమావేశాలలో మాట్లాడుతూ శ్రీ ఆనం వెంకటరెడ్డి, ముల్కీ వ్యతిరేక ఆందోళన ప్రత్యేకాంధ్ర ఉద్యమంగా ఎందుకు మారిందీ వివరించారు. మొదట ఉద్యమాన్ని ముల్కీ నిబంధనల గురించి అనవసరమైన, విరాధారమైన అనుమానాలతో విద్యార్థులు, ఎన్. జి. ఓలు ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు.

కాగా ముల్కీ వ్యతిరేక ఉద్యమాన్ని దపిక భూస్వాములు, రెడ్ మిల్లు యజమానులు, పంచ వ్యతిరేక శక్తులు, స్వార్థపరులైన రాజకీయనేతలు ఎందుకు ప్రత్యేకాంధ్ర ఉద్యమంగా మార్చారో స్పష్టంగా పేర్కొన్నారు.

ఈ సమావేశాలకు పలువురు పట్టణ ప్రముఖులు హాజరైనారు. వీరిలో మాజీ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీయుతులు భక్తవత్సలరెడ్డి, పుట్టా బలరామరెడ్డి, ఆర్. దేవదానం, బండి రమణారెడ్డి, వాకిచర్ల వీరయ్య, డి. కన్నయ్య, వేలూరు మస్తానయ్య, మాజీ మునిసిపల్ కౌన్సిలర్లున్నారు.

'రాజీనామాలు ఇప్పించేందుకు తిరుపతికి తరలండి'

ఆంధ్రసేన, విద్యార్థి కార్యాచరణ సంఘం నాయకుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 15— ఈ నెల 18న తిరుపతిలో లెజిస్లేటర్లు సమావేశమవుతున్నందున, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ అందుకు అనుగుణంగా లెజిస్లేటర్లు రాజీనామాలు యిచ్చేటట్టు వారిపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్న సంస్థలన్నీ తిరుపతికి చేరుకోవాలని. ప్రత్యేక రాష్ట్రం సాధించాలన్న దృఢ దీక్షను వ్యక్తం చేసేందుకు పెద్ద సంఖ్యలో తిరుపతికి చేరుకోవాలని నెల్లూరు జిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ దాలకృష్ణారెడ్డి, విద్యార్థి కార్యావరణ మండలి నాయకులలో ఒకరైన శ్రీ డి. మధుసూదనరెడ్డి ఒక సంయుక్త ప్రకటలో కోరారు.

నెల్లూరు జిల్లా ఆంధ్రసేన కార్యవర్గం ఈ నెల 12 వ తేదీన జిల్లా సర్కిట్ గెస్టు హౌస్‌లో సమావేశమైంది. ఈ సమావేశ అనంతరం విన్న ప్రకటన విడుదల చేశారు.

ప్రజాఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొందరు కాంగ్రెసేతర ప్రత్యేకాంధ్ర నాయకులు కాంగ్రెస్ వాదులతో చేతులుకలుపడం గర్హనీయమని వీరు విమర్శించారు.

బహుశా ముఖ్యమంత్రి పదవి నుంచి శ్రీ పి. వి. నరసింహారావు తొలగిపోతే చాలనన్న తమ పరిమిత లక్ష్యం నెరవేరడంతోనే వీరు చల్లబడిపోయారని వారు పేర్కొన్నారు.

కాకినాడ మునిసిపల్ టీచర్ల సమ్మె విరమణ

విద్యార్థులచేతరగతులబహిష్కరణకొనసాగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 15— కాకినాడ మునిసిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు నిన్న సమ్మె విరమించి పాఠశాలలకు హాజరయ్యారు. అయితే, విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు. పాఠశాలలను మార్చి 5 వ తేదీనాడే తిరిగి తెరవడం జరిగింది.

విద్యాశాఖ ప్రతినిధి పై విషయాన్ని తెలియజేస్తూ, మునిసిపల్ ప్రైమరీ స్కూలు టీచర్లుకూడా రేపటి నుంచి సమ్మె విరమించనున్నట్టు కూడా వెల్లడించారు.

వెటర్నరీ డాక్టర్లు డ్యూటీలలో చేరిక

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు కూడా వారి కార్యావరణ సంఘం సమ్మె విరమణకు చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా నిన్నటినుంచి తిరిగి విధులకు హాజరౌతున్నట్టు ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

శాసనసభ్యుల రాజీనామాలు కోరుతూ ఊరేగింపు

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రాష్ట్రవాదానికి కట్టుబడిన శాసనసభ్యులు రాజీనామాలు చేయాలని నినాదాలుచేస్తూ మొన్న సాయంత్రం ఇక్కడి విద్యార్థులు ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపులో ఎన్. జి. ఓలు, న్యాయవాదులు కూడా పాల్గొన్నారు.

అయిదుగురు పికెటర్ల అరెస్టు

కాకినాడ, మార్చి 15— 12 వ తేదీ ఉదయం ఇక్కడి కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసువద్ద పికెటింగ్ జరుపుతున్న అయిదుగురు ఏకెలక్షను అరెస్టుచేశారు. వీరిలో సంయుక్త కార్యావరణ సమితి కన్వీనర్లు శ్రీయుతులు కె. రామకృష్ణ, పి సీతారయ్యలు వున్నారు.

ప్రత్యేక రాష్ట్రవాదులు సామర్లకోటలో మద్రాసు-హౌరా మెయిలును ఒక గింట నేపు పిలిపివేశారు.

నిషేధాజ్ఞలు

మార్చి 18 వ తేదీ అర్ధరాత్రివరకు బ్యాంకులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలవద్ద నలుగురుకంటే అంతకు మించి జనం గుంపులు కూడడాన్ని ఒప్పేధిస్తూ 144 వ సెక్షన్‌ను అమలులో పెట్టారు.

తూర్పు గోదావరి జిల్లాలో మార్చి 5 వ తేదీనుంచి విద్యా సంస్థలను తెరిచివుంచారు. కాని విద్యార్థులు హాజరుకావడంలేదు

జిల్లాలో వున్న 21 సమితులకు చెందిన ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయి. 60 శాతం విద్యార్థులు హాజరుఅవుతున్నారు. టీచర్స్ యూనియన్‌కు చెందిన 15 శాతం ఎలిమెంటరీ టీచర్లు, టీచర్స్ గిల్డ్‌కు చెందిన హైస్కూలు టీచర్లు సమ్మెలో వున్నట్టు పేర్కొన్నారు.

"డ్రైనేజి పనులు పూర్తి చేయాలి"

గవర్నరు సలహాదారుకు విజ్ఞప్తి

కాకినాడ, మార్చి 15— వర్షాలు కురిసేలోగా డ్రైనేజి పనులు పూర్తి చేయవలసిందిగా జిల్లా అధికారులను ఆదేశించాలని కాకినాడవాసి సత్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్‌కు వ్రాసిన లేఖలో కోరారు.

డ్రైనేజీపనులు చేపట్టేదృష్టితో తూర్పు గోదావరిజిల్లాలో 30 వేల ఎకరాలలో రెండవ పంట వేయడానికి రైతులకు అనుమతి ఇవ్వలేదని, కాని ప్రత్యేకాంధ్ర ఉద్యమం వల్ల ఈ పనులు జరుగలేదని, ఈ పనులను వెంటనే చేపట్టి పూర్తిచేయని పక్షంలో రెండవ పంటకు అనుమతి ఇవ్వకపోవడంవల్ల కలిగిన నష్టంతోపాటు, వచ్చే ఖరీఫ్ సీజనులో వరదలవల్ల కలిగే నష్టాన్ని కూడా భరించవలసివస్తుందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

విశాఖజిల్లాలో ప్రదర్శనలు

కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 15— విద్యోగ సమస్య, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగాను, భూ సంస్కరణలను అమలు జరపాలని, రాష్ట్ర సమైక్యతను కాపాడాలని కోరుతూ అన్ని తాలూకాలలోను సభలు జరపడానికి విశాఖజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

జిల్లా పార్టీ కార్యదర్శిగా శ్రీ పై. విజయకుమార్ స్థానంలో శ్రీ ఎం. పి. భద్రం ఎన్నికైనాడు.

జిల్లా కమ్యూనిస్టు సమితి రెండురోజుల సమావేశం మొన్నటితో ముగిసింది. జిల్లాలో చదువరులమైన రెషిడింగ్ ప్రవేశపెట్టాలని కోరుతూ విశాఖపట్నంలో 18 వ తేదీన పెద్ద ప్రదర్శన జరపాలని కూడా జిల్లా కమిటీ నిర్ణయించింది.

సమావేశం ప్రారంభంలో జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి ఇటీవల జరిగిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి చర్చలు, నిర్ణయాలపై విపులక సమర్పించారు.

ఎన్. జి. ఓలు సమ్మె విరమించాలని విశాఖ తాలూకా కమ్యూనిస్టు పార్టీ కమిటీ విజ్ఞప్తిచేసింది.

విద్యా సంవత్సరాన్ని కాపాడే నిమిత్తం కాలేజీలను, హాస్టల్స్‌ను తిరిగి తెరవాలని యూనివర్శిటీ అధికారులు కోరుతూ మరొక తీర్మానం చేశారు.

విజయవాడలో నేటి సినిమాలు

విజయా	బంగారుబాబు
వినోదా	: ఇల్లు-ఇల్లాలు
ఈశ్వరమహాల్	: అభిమానం
లక్ష్మీ	: బాలమిత్రుల కథ
దుర్గాకళామందిరం	: రాజకోట రహస్యం
అలంకార్	: కొడుకు కోడలు
జై హింద్	: డబ్బుకులోకం దాసోహం
రామా & సరస్వతి	: పెద్ద కొడుకు
రాజకుమారి	: అజన్మ బ్రహ్మచారి
మాయిత	: ఊరికి ఉపకారి
కనకదుర్గ	: పరిచయ్
అప్సర	: దిల్ కా రాజా
మేనక	: Ryan's Daughter
దుర్గామహాల్	: పవిత్రబంధం
శ్రీనివాస	: బాల భారతము
నవరంగ్	: సీత పాట్ గీత
ఊర్వశి	: ఏ గురిస్తాన్ హమారా
వెంకటేశ్వర	: బంగారుబాబు
శేషమహాల్	: సమాధి
లీలామహాల్	: పర్‌ఛాయి యా

"ఉద్యమం విచ్ఛిన్నం అవుతున్నదనే పుకార్లు"

నమ్మవలదని ఆత్మకూరు సభలో ప్రజలకు శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తి

ఆత్మకూరు, మార్చి 15— మొన్న నెల్లూరుజిల్లా ఆత్మకూరులో జరిగిన బహిరంగసభకు డాక్టర్ సుందరరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కేంద్ర కార్యావరణ సమితి నాయకులు శ్రీ జి.సి. కొండయ్య నాయకులను పరిచయంచేశారు.

సభలో ఆంధ్రోద్యమం నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉపన్యసిస్తూ "ఇక్కడ 29 మంది దాలికలు అరెస్టుఅయారని విన్న నాకు చాల ఆనందంగా వున్నది. నిరపరాధులు ఎలుకులు ఎలుకులున్నవారిని ఈ దాలిక ధైర్యసాహసాలు ముందంజ వేయించగలవని నమ్ముతున్నాను" అన్నారు.

"ఎదుటివాడు వారు ఈ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయవలెనని ఎన్నో కుతంత్రాలను పన్నుతున్నారు. వాటిని ఎదుర్కోవాలి. వారు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండ

నిర్వహణ
పి.వి.రమణయ్య

నిర్మాత
ఎన్.సుబ్బరాయుడు

నిర్మాత
జే.ఎ.రామసుబ్బయ్య

సమర్పణ
కె.సుబ్బిరెడ్డి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి.చంద్రశేఖర రెడ్డి.బి.ఎ.,

సంగీతం
కె.విశ్వనాథ్

సహనిర్మాత
యస్.బాలసుబ్రహ్మణ్యరెడ్డి

సహనిర్మాత
జి.ఈశ్వరయ్య

ఫోటోగ్రఫీ
కె.సుఖదేవ్

కళ
యస్.కృష్ణారావు

మాటలు
అప్పలాచార్య

కూర్పు
ఎన్.యస్.ప్రకాశం

సహకారదర్శకుడు
పి.బ్రహ్మానందరావు

అసోసియేటెడ్ ఎడిటర్
కె.గోపి

అసిస్టెంట్ డైరెక్టర్
జి.పూర్ణచంద్రరావు

మేకప్
సి.మాధవరావు

అసిస్టెంట్ డైరెక్టర్
కృష్ణమోహన్ రెడ్డి

ఎక్జిబిటర్ ఇన్‌ఛార్జి
మోహన్ కుమార్

ప్రొడక్షన్ మేనేజర్
నత్తి వెంకటరెడ్డి

స్టిల్స్
యం.కృష్ణమూర్తి

దుస్తులు
కె.సూర్యారావు

పబ్లిసిటీ డిజైనర్స్
సి.నిరంజన్‌రావు
[కళామందిర్]

దుస్తులు అసిస్టెంట్
ఎ.నూకరాజు

ప్రొడక్షన్
విజయకుమార్

పబ్లిసిటీ రైటింగ్స్
రంగనాథన్
విజయతేజ.

పబ్లిసిటీ డిజైనర్స్
ఎ.కృష్ణమాచార్య
[కళాముఖి]

H.కుమారస్వామి

S.బుచ్చిబాబు.

V.రామమూర్తిరాజు.

P.సుబ్బారావు.

నవభారత్ ఫిలింస్
బాబురావు
పటేల్

విజయలక్ష్మీ పిక్చర్స్
K.దొరస్వామిరాజు
చిత్తూరు

P.లక్ష్మీకాంతరావు
వైజాగ్

అవైడ్ ఫిలింస్
జైక్రిస్టోఫర్
సైజాం

పబ్లిసిటీ కన్సల్టెంట్స్
N.V.S.శాస్త్రి
ఎస్.కె.ఎస్.పబ్లిసిటీ

పబ్లిసిటీ డిజైనర్
K.కమలాకరరావు
(క్రమత్ విజయవాడ)

జూనియర్ ఆర్టిస్టు ఎడిటర్
శరభయ్య

కె.సుబ్బిరెడ్డి సమర్పించు నందినీ ఫిలింస్

పల్లె-పిలగాలు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao